


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 172 | కర్నూలు | శనివారం జూలై 19 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

### గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో...

# గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

**ఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు**
**గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సూచనలు**



అమరావతి,జూలై18 గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు.. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు- చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. విద్యుత్ సంస్కరణలు దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.. సంస్కరణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పోయాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు.. మన ప్రధాని కూడా 500 గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగ్రా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. మీ అందరికి బెస్ట్ ప్లేస్ ఏపీలో ఉంది.. కాబట్టి మీరు అందరు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు. గ్లోబల్

# న్యూజిలాండ్ జనాభాకు మించి బిహార్‌కు ఇళ్లిచ్చాం: మోదీ



మోతిహారి: బిహార్ సర్వతోముఖా బివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మోతిహారిలో బుధవారం నాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడూతూ, ఈరోజు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తుండటం తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. న్యూజిలాండ్, సింగపూర్ దేశాల్లో ఉన్న జనాభాకు మించి బిహార్ ప్రజలకు ఇళ్లు ఇచ్చామని తెలిపారు.'ఇది చంపారణ్ చారిత్రక గడ్డ. స్వాతంత్ర్య ఉద్యమంలో ఇక్కడి నుంచే గాంధీజీ ఒక కొత్త మార్గాన్ని నిర్దేశించారు. ఆ స్ఫూర్తితోనే ఇక్కడి నుంచి బిహార్‌కు సరికొత్త భవిష్యత్తును నిర్దేశించనున్నాం' అని మోదీ అన్నారు. ప్రపంచం వేగంగా 21వ శాతాబ్దంలోకి దూసుకు వెళ్తోందని, ఒకప్పుడు అధికారం పాశ్చాత్య దేశాల చేతుల్లోనే ఉండేదని, ప్రస్తుతం తూర్పు దేశాల ఆధిపత్యం, పార్టిషిపేషన్ పెరిగిందని చెప్పారు. తూర్పు దేశాలు వేగవంతమైన అభివృద్ధిని అందిపుచ్చుకున్నాయని తెలిపారు. గ్లోబల్ డవలప్‌మెంట్‌లో తూర్పు దేశాలు ఏవిధంగా అడ్వాన్స్ అవుతున్నాయో, ఇండియాలోనూ తూర్పు రాష్ట్రాల శకం నడుస్తోందని అన్నారు.బీహార్‌లో 3.5 కోట్ల మందికి పైగా మహిళలకు బ్యాంకు అకౌంట్లు కల్పించామని, గత 1.5 ఏళ్లలో రాష్ట్రంలోని 24,000కు పైగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ.1000 కోట్లు సాయం అందించామని చెప్పారు. ప్రస్తుతం 20కి పైగా లక్‌పతి దీదీలు బిహార్‌లో ఉన్నారని అన్నారు.రాబోయే రోజుల్లా పశ్చిమ భారతదేశంలో మోతిహారి పేరు మారుమోగుతుందని, గురుగ్రామ్ తరహాలోనే గయలోనూ అవకాశాల కల్పన జరుగుతుందని, పుణె తరహాలో పాట్నాలోనూ పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని ప్రధాని చెప్పారు. సూరత్ లాగానే సంథాల్ పరగణ కూడా అభివృద్ధి జరుగుతుం దన్నారు.

# స్థానిక సంస్థల బలోపేతానికి కృషి

**వాటి నిధులను వాటికే ఖర్చుచేస్తాం: ఆనం**

నెల్లూరు,జులై 18( : కేంద్రం నుంచి రావల్సిన నిధులు వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల నిధులను వారికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో



మాట్లాడుతూ... సర్పంచ్‌లు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు వారి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలి వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్‌లో 28 వేల కోట్లు- రూపాయలు ఇస్తామంటే, 2 వేల కోట్లు- కూడా గత ప్రభుత్వం వినియోగించు కోలేదని విమర్శించారు. తల్లికి వందనం కార్యక్రమంలో నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశారని తెలిపారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్‌లో అందరం తీర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనాలను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# తప్పులను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు

**అబద్దాలే పునాదిగా పబ్బం గడుపుకునే యత్నం**
**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి**

విశాఖపట్నం,జులై 18 : గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారథి విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్దాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు.తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్ష ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు



రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రఫ్పా.. రఫ్పా నరికేస్తు.. పాడి చేస్తాం అంటు-న్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టు-బడుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.

# భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

**విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం**

న్యూఢిల్లీ,జులై 18 : భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది.



ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటు-ంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది.

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

**రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు**

న్యూఢిల్లీ,జూలై18(ఆర్ఎన్ఎ):గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా



స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి.

# సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం

**చట్టాలకు మరింత పదను**
**వచ్చే అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు**
**డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు**

అమరావతి,జులై 18 : సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు- ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ- సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ -క్రై-మ్స్ నియంతత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు- తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబందించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే



రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు- మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు- ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు- ఆయన తెలిపారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపై మరియు సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవివ్ లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురానున్నామన్నారు.

# సంపాదకీయం

## గల్ఫ్ దేశాలలో ఘోష

పుట్టిన ఊరుతో మట్టి సంబంధం ఉంటుంది. పెరిగిన వాతావరణంలో అన్యోన్యత ఉంటుంది.. చుట్టుపక్కల వారితో అనుబంధం ఉంటుంది. ఇవన్నీ తెంచుకోవడం అంటే ఊపిరిని వదిలినట్టే.. మనదేశమే కాదు.. ఏ దేశాల్లో ఉన్న వారైనా సరే అంత సులువుగా ఈ బంధాలను వదులుకోలేరు.. అది అంత సులభం కూడా కాదు..ఉన్నత చదువులు చదివినప్పటికీ.. సరైన ఉద్యోగాలు రాక.. ఉద్యోగాల వల్ల వచ్చే వేతనాలు సరిపోక.. కుటుంబ అవసరాలు పెరిగిపోయి.. ఖర్చులు విపరీతం కావడంతో మనదేశంలో కేరళ రాష్ట్రానికి చెందిన కొందరు ఉద్యోగం కోసం.. మెరుగైన జీవితం కోసం.. సామాజికంగా హోదా కోసం.. గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. కొందరైతే ఆఫ్రికా వంటి ఖండాలకు కూడా వెళ్తున్నారు.. మనదేశంలో గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి కోసం ప్రత్యేకంగా ఒక కేంద్రం ఉందంటే అది కేరళ రాష్ట్రంలో మాత్రమే..కేరళ రాష్ట్రానికి చెందిన సినిమాలు మన దేశంతో సమాంతరంగా గల్ఫ్ దేశాలలో విడుదలవుతాయి.. మోహన్ లాల్, మమ్ముట్టి వంటి మలయాళ అగ్ర కథానాయకులు నుంచి మొదలు పెడితే చిన్న స్థాయి నటుల వరకు తమ సినిమాల ప్రమోషన్ల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లడం పరిపాటి. పైగా గల్ఫ్ దేశాలలో మలయాళీలు ఏకంగా సంఘాలు కూడా కొనసాగిస్తున్నారు. అక్కడ ఆలయాలు కూడా నిర్మిస్తున్నారు. ఇదంతా నాణేనికి ఒక కోణం మాత్రమే. మరో కోణంలో నిమిష లాంటి ఘటనలు కనిపిస్తూనే ఉంటాయి. అరదుగా మాత్రమే ఇటువంటి దారుణాలలో చిక్కుకున్నవారు బయటపడతారు. మిగతా మంది అక్కడ చట్టాలకు బలవుతుంటారు..కేరళ నుంచి ఎక్కువగా నర్సింగ్, నిర్మాణరంగం లో పనిచేయడానికి వెళతుంటారు.. గల్ఫ్ దేశాలలో చట్టాలు చాలా విచిత్రంగా ఉంటాయి. అదే సమయంలో కఠినంగా కూడా ఉంటాయి. మన ప్రమేయం లేకపోయినప్పటికీ ఏదైనా జరిగితే దోషులుగా చిత్రీకరిస్తారు. పైగా అక్కడ మనకంటూ ఎవరూ ఉండకపోవడం వల్ల బాధను వినేవాడు ఉండడు.. అక్కడ న్యాయస్థానాలు కూడా పోలీసులు చెప్పింది గుడ్డిగా వింటాయి. మరో మాటకు తావు లేకుండా మరణశిక్షనే విధిస్తుంటాయి. ఇండియన్స్ అంటే అక్కడివారికి ఉండే చులకన భావం కూడా ఒక కారణం. అందువల్లే గల్ఫ్ దేశాలలో మనవాళు చాలా ఇబ్బందికరమైన జీవితాన్ని గడుపుతుంటారు. అంత ఇబ్బందులు పడుకుంటూ అక్కడ ఉండడానికి ప్రధాన కారణం.. మన వాళ్ళ ఆర్థిక పరిస్థితులు స్వదేశంలో బాగో లేకపోవడమే.. పైగా అక్కడి కరెన్సీ కి విలువ ఎక్కువగా ఉంటుంది. స్వదేశంలో ఆర్థిక కష్టాలు.. కుటుంబ నిర్వహణ.. సామాజిక హోదా.. ఆర్థిక స్థిరత్వాన్ని సంపాదించడం.. ఇలాంటి అనేక కారణాలతో చాలామంది గల్ఫ్ దేశాలకు వెళుతుంటారు.. అక్కడ కరెన్సీకి విలువ అధికంగా ఉండడం.. ఉపాధి అవకాశాలు మెండుగా ఉండడం వల్ల కేరళ వాసులు గల్ఫ్ దేశాలకు ప్రయాణం సాగిస్తుంటారు. గల్ఫ్ దేశాలలో చెప్పుకున్నంత స్థాయిలో అవకాశాలు ఉండవు. అక్కడ నిబంధనలు, చట్టాలు అత్యంత దారుణంగా ఉంటాయి. అక్కడ ప్రభుత్వాలు వేసే శిక్షలు కూడా అదే స్థాయిలో ఉంటాయి.. మన ప్రమేయం లేకుండా జరిగిన ప్రమాదాలైనప్పటికీ దోషులుగానే చిత్రీకరిస్తారు. భారత దౌత్య విభాగం రంగ ప్రవేశం చేసేదాకా బయట ప్రపంచానికి ఈ విషయాలను చెప్పరు. పైగా జైళ్లల్లో అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంటారు.. ఇవన్నీ కూడా సగటు భారతీయులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుంటాయి.. అన్ని ఇబ్బందులు పడుతూ కూడా మన వాళ్లు అక్కడ ఉండడానికి ప్రధాన కారణం సమస్యలే. ఇండియాలో అంతగా అవకాశాలు లేకపోవడం.. ఉన్న అవకాశాలలో వేతనాలు తక్కువగా ఉండడం.. కుటుంబ అవసరాలు విపరీతంగా ఉండడం.. ఇవన్నీ కూడా భారతీయులను గల్ఫ్ దేశాల నుంచి తిరిగి రానివ్వకుండా చేస్తున్నాయి.. నిమిష ప్రియ లాంటి ఉదంతాలు వెలుగులోకి వచ్చినప్పటికీ అరదుగా మాత్రమే ఉన్నత స్థాయిలో స్పందనలు ఉంటున్నాయి. అది కూడా అంతగా పరిష్కార మార్గాన్ని చూపడం లేదు. నిమిష ప్రియ ఉదంతాన్నే పరిశీలనకు తీసుకుంటే.. క్షమా ధనాన్ని ఇస్తామని చెప్పినప్పటికీ బాధిత కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదు. మరణ శిక్షణ విధించాలని పట్టుబడుతున్నారు. వాస్తవానికి నిమిష ప్రియ తాను వెళ్లిన దేశంలో క్లినిక్ ఏర్పాటు చేసింది. దాని భాగస్వామ్య వ్యవహరించిన యెమెన్ దేశపు వ్యక్తి ఆమెను ఇబ్బంది పెట్టసాగాడు. గత్యంతరం లేక ఆమె మత్తు ఇంజక్షన్ వేసి అతడి నుంచి తప్పించుకుంది. ఒకవేళ ఆమె గనుక ఆ చర్యకు పాల్పడకపోతే ఏమి ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఆమె తన స్వీయ రక్షణా ర్థం చేసిన పనిని అక్కడి ప్రభుత్వం తప్పుగా భావిస్తోంది. పోలీసులు కూడా ఆమెను నిర్బంధంలోకి తీసుకొని దోషిగా చిత్రీకరించారు.. అక్కడి కోర్టు కూడా ఆమెకు మరణ దండన విధించింది. వాస్తవానికి గల్ఫ్ దేశాలలో చట్టాలు అక్కడి ప్రజలకు అనుకూలంగా ఉంటాయి. అక్కడ వారు తప్పు చేసినప్పటికీ రక్షించడానికి అనేక వ్యవస్థలు అండగా ఉంటాయి. యెమెన్‌లో భారతీయ నర్సు నిమిష ప్రియ మరణ శిక్ష వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన తర్వాత.. 94 ఏళ్ల మతగురువు, గ్రాండ్ ముఫ్తీ ఏ.పీ అబూబకర్ ముస్లియార్ గురించి మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. యెమెన్‌కు చెందిన తలాల్ అబ్దో మహదీ హత్య కేసులో నిమిష ప్రియకు మరణ శిక్ష పడింది. ఈ శిక్ష నుంచి నిమిష ప్రియను కాపాడాలంటే.. మహదీ కుటుంబం ఇచ్చే క్షమాభిక్షే అత్యంత కీలకం. కేరళలో అత్యంత గౌరవప్రదమైన, పలుకుబడి ఉన్న ముస్లిం మతనాయకుడు అబూబకర్ ముస్లియార్ నిమిష ప్రియ కేసు గురించి జులై 14న యెమెన్‌లోని కొందరు షేక్‌లతో మాట్లాడినట్లు నిమిష ప్రియను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న సేవ్ నిమిష ప్రియ ఇంటర్ యాక్షన్ కౌన్సిల్ క్యాంపెయిన్ తెలిపింది." సేవ్ నిమిష ప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్ సభ్యులు గ్రాండ్ ముఫ్తీని కలిసి మాట్లాడారు. ఆ తర్వాత, ఆయన యెమెన్‌లోని కొందరు పలుకబడి గల షేక్‌లతో మాట్లాడారు." అని యాక్షన్ కౌన్సిల్ సభ్యుడు, సుప్రీంకోర్టు న్యాయవాది సుభాష్ చంద్ర బీబీసీకి చెప్పారు. మృతుడి బంధువులతో సహా అక్కడ పలుకుబడి ఉన్న వ్యక్తులతో సమావేశం జరిగినట్లు తమకు తెలిసిందని చంద్ర తెలిపారు.

# బాబు షురూటీ -- మోసం గ్యారంటీ

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి







ఓర్వకల్, జూలై 18 (శ్రీచక్ర): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు చేసిన మోసాలు తెలుస్తాయని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఓర్వకల్లు మండల పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి అధ్యక్షతన బాబు షురూటీ -- మోసం గ్యారంటీ ఓర్వకల్లు మండలం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా మండల స్థాయి మరియు గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని గ్రామ గ్రామానికి ప్రచారం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. తెలుగుదేశం నాయకులు ఎలక్షన్ల ముందర సూపర్ సిక్స్ పథకాలు అని ప్రజలను మోసం చేశారు. 2024లో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాల్లోకి వెళ్లి మేము అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని చెప్పడం జరిగిందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది డబ్బులు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు. ఆడబిడ్డ నీది పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తామని ప్రజలను మోసం చేశారు. దాంతోపాటు దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని సంవత్సరం దాటిన కూడా మూడు సిలిండర్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు..చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా ఇస్తామని చెప్పి ఈ రాష్ట్ర ప్రజలందరినీ కూడా మోసం చేయడం జరిగింది. మేము అధికారంలో ఉన్నపుడు తెలుగుదేశం పార్టీ వాలు ఇంకో పార్టీ వాలు అని బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది.. పేద ప్రజలను అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు.. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు. మళ్ళీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులందరినీ కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని తెలియజేశారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎలక్షన్లలో ప్రజలకు చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు నమ్మి మోసపోయారని తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. చంద్రబాబు ఎంత అప్పు బాకీ పడ్డారో ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలకు తెలియజేయాలన్నారు ఇందుకోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు,జడ్పీటీసీ, ఎంపీపీ,ఎంపీటీసీలు,సర్పంచులు,వివిధ హోదాల్లో ఉన్న పార్టీ అధ్యక్షులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణతో సమస్త సంపదలు

## గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే





హాలహర్వి, జూలై 18 (శ్రీచక్ర): గోసంరక్షణతో ప్రకృతి సంరక్షణ జరుగుతుందని, ప్రకృతి సంరక్షణతో సర్వ జీవరాశి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని, అందుకొరకు గోసంరక్షణ ఒక వ్రతంగా స్వీకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కన్నుల శాఖ ఆధ్వర్యంలో హాలహర్వి మండలం, బాపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. గత మూడు రోజులు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై సుంకన్న స్వామి చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, టిడిపి నాయకులు ఎంపీటీసీ సభ్యులు ప్రహ్లాద రెడ్డి, సుధాకర్, గ్రామ పెద్దలు నాగన్న గౌడ్, వీరభద్ర గౌడ్, పురోహితులు బసవరాజు స్వామి, ప్రభుత్వ ఉపాధ్యాయులు పి బసవరాజు, పార్థన్న, నాగరాజుతో పాటు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే గౌరు



కల్లూరు, జూలై 18 (శ్రీచక్ర): కల్లూరు అర్బన్ 41వ వార్డు పరిమళ నగర్ అన్న క్యాంటీన్‌ను శుక్రవారం పాణ్యం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబు నాయుడు పునః ప్రారంభించారని తెలిపారు. పేదవాడి కడుపు నింపేందుకు రుచిగా అన్ని వసతులతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# టిడిపి నాయకుడు మెహబూబ్ ఖాన్‌పై వైసీపీ కార్పొరేటర్ హత్యాయత్నం

## దాడిని ఖండించిన టిడిపి నేతలు



కర్నూలు, జూలై 18 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని 10వ వార్డు వైసీపీ కార్పొరేటర్ యూనుస్ తనపై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసినట్లు 10వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మెహబూబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం దర్వేష్ ఖాద్రి మసీదు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళుతుండగా ఖడక్‌పుర ప్రాంతంలో కత్తి, ఇనుపరాడ్లతో తనపై దాడిచేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడిలో కార్పొరేటర్ యూనుస్‌తో పాటు జావాద్ ఉన్నారన్నారు. వెంటనే స్థానికులు రావడంతో అక్కడి నుండి వారు పారిపోయారన్నారు. లేదంటే తనను చంపేసేవారన్నారు. దీనిపై తన తరుపున 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమం, అభివృద్ధిని తాను వార్డులో తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వార్డుల్లో వేలాదిగా దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. ఎన్నోఏళ్లుగా యూనుస్ వర్గం వార్డులో దొంగ ఓట్లు చేర్చారన్నారు. వీటన్నింటినీ తాను వెలికితీస్తున్నానని.. దీన్ని జీర్ణించుకోలేకనే కార్పొరేటర్ తనపై దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తులకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఎవరెన్ని విధాలుగా దాడులు చేసినా తాను మాత్రం తెలుగుదేశం పార్టీ, మంత్రి టి.జి భరత్ వైపే ఉంటానని పేర్కొన్నారు. అనంతరం టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ పరమేష్ మాట్లాడుతూ టిడిపి నాయకులు మెహబూబ్ ఖాన్‌పై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ఆఫీస్ పై దాడి జరిగితే దీనికి మంత్రి టి.జి భరత్ బాధ్యత తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పడం సరైంది కాదన్నారు. గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు తమపై ఎన్నో దాడులు జరిగాయని.. ఆ సమయంలో తాము ఆ దాడిని వారిపై నెట్టలేదని గుర్తు చేశారు. ప్రశాంతంగా కర్నూలును అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్న మంత్రి టి.జి భరత్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. వీరి కార్యాలయంపై జరిగిన దాడికి మంత్రి టి.జి భరత్‌కు ఏం సంబంధం అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు రౌడీ రాజకీయాలు మానుకోవాలన్నారు.

## జాలవడి గ్రామంలో బాధ్యతలు చేపట్టిన సచివాలయ సిబ్బంది,




పెద్దకడబూరు, జూలై, 18 (శ్రీ చక్ర ):-పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పారదర్శక బదిలీల నియమాకాల్లో భాగంగా మొత్తం ఐదుగురు సచివాలయ సిబ్బంది బాధ్యతలు చేపట్టారు. డిజిటల్ అసిస్టెంట్ గా వినోద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా వంశీకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ గా మమత, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ గా లోక్ పవని, మహిళా కానిస్టేబుల్ గా ఈరమ్మ, ప్రభుత్వం నియమించిన బదిలీల ప్రక్రియలో భాగంగా వీరు ఐదుగురు జాలవడి గ్రామ సచివాలయ సిబ్బంది గా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ప్రజలకు అందించే విధంగా సహాయ సహకారాలు అందించాలని జాలవడి గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బందిని కోరారు. ప్రభుత్వ పథకాలను జాలవడి గ్రామ ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది సహాయ సహకారాలను అందించి, గ్రామ ప్రజలకు ఎల్లవేళలా సమయపాలనలో అందుబాటులో ఉండి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా సహాయ సహకారాలు అందించాలని సచివాలయ సిబ్బందిని గ్రామ ప్రజలు కోరడమైనది.

# వైకాపా ప్రభుత్వంలో రాయలసీమకు చేసింది శూన్యం, జగన్ రాయలసీమకు వెన్నుపోటు పొడిచారు,

ఎమ్మిగనూరు, జులై, 18( శ్రీ చక్ర):-వైసిపి మాజీ సీఎం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి రాయలసీమ బిడ్డనంటూ సాగునీటి ప్రాజెక్టులన్ని సర్వనాశనం చేసి రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డగా మిగిలిపోయారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట 782 కోట్లు డబ్బులు దండుకోవడం తప్ప ఏమైనా చేశారా అంటూ ప్రశ్నించారు. రాయలసీమ నిజమైన ముద్దు బిడ్డగా సీఎం చంద్రబాబు 1650 క్యూసెక్కుల నుంచి లెవెల్ పెంచుతూ 3850 క్యూసెక్కులతో హంద్రీ కాలువలను వెడల్పు చేసి సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. బనకచర్ల గురించి సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తే దానివల్ల ఏం ఉపయోగం లేదని మాజీ సీఎం జగన్ చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. గతంలో బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్రతో ఇబ్బంది వస్తే ఆ నాడు జైలుకు వెళ్లిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని గుర్తు చేశారు. కాళేశ్వరం కోసం అప్పటి తెలంగాణ సీఎం కెసిఆర్ తో కలిసి కొంగ దీక్ష చేసిన జగన్ రాయలసీమకు మోసం చేశారని మండిపడ్డారు. కర్నూలు పశ్చిమ ప్రాంతానికి జీవనాడైనా ఆర్డీఎస్, వేదావతి ప్రాజెక్టులను మంజూరు చేస్తే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ టెండర్రింగ్ పేరిట సర్వం నాశనం చేసి విధ్వంసాన్ని చేశారన్నారు. హైకోర్టు తీసుకొస్తానని కర్నూలు ప్రజలకు మోసం చేసింది ఎవరని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కర్నూలు ప్రాంతానికి హైకోర్టు బెంచ్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. మూడు రాజధానులు పేరిట మూడు ముక్కలాట ఆడింది : వైసిపి పార్టీ అయితే, అన్ని ప్రాంతాలను అభివృద్ధి దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తుంటే రాక్షసులుగా వైసిపి అడ్డుపడుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చిన కూడా మార్పు రావడం లేదన్నారు. రాయలసీమ ప్రాంతానికి తాగునీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని తెలిపారు. నిజమైన రాయలసీమ బిడ్డగా చంద్రబాబు నాయుడు ప్రతి ప్రాజెక్టు ముందుకు తీసుకెళుతున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, తది తర టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్

వినుకొండ టౌన్ జూలై 18 , పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీజీవీ ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు ప్రజల నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా చీఫ్ విప్ కి తెలియజేయడంతో, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్‌కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు పాల్గొన్నారు.



## ఈ నెల 22న దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు తప్పకుండా సహకరిస్తా,టీడీపీ జిల్లా అధ్యక్షులు పి.తిక్క రెడ్డి వెల్లడి,



ఎమ్మిగనూరు, జులై, 18 (శ్రీ చక్ర ):- ఎమ్మిగనూరు పట్టణంలో టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్క రెడ్డి నివాసంలో రాష్ట్ర “దివ్యాంగుల సాధికారత ఫోరం”(డిఈఎఫ్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మల్లేలల్రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బిసి. నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులు కలిసి ఈ నెల మంగళవారం 22వ తేదీన దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా, సాధికారతే లక్ష్యంగా కర్నూలు జిల్లాలో “శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం” లో జరగబోయే “దివ్యాంగుల సాధికారత ఫోరం” (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు సంబంధించిన ఆహ్వాన పత్రిక ను టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి అందజేయడం జరిగినది. అనంతరం మీడియా ముఖంగా పి.తిక్క రెడ్డి మాట్లాడుతూ ఈ అధికారిక రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తప్పకుండా దివ్యాంగుల సామాజిక సంక్షేమాభివృద్ధికై, వారి సాధికారత కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు, తప్పకుండా ఈడిఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సభకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని అలాగే ఈ సభకు జిల్లాలోని దివ్యాంగులందరూ భారీగా వచ్చి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వి నర్సింహులు, ఎం. రామకృష్ణ, ఈ. రాజశేఖర గౌడ్, బి. చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## అమీర్‌మియ్యా భవనం సామర్థ్య స్థితిపై తనిఖీ



కర్నూలు, జూలై 18 (శ్రీచక్ర): నగరంలోని పాతబస్తీ చిదంబరావు వీధిలో శిథిలావస్థలో ఉన్న అమీర్‌మియ్యా భవనాన్ని శుక్రవారం బెంగుళూరుకు చెందిన బ్యూరో వెరిటాస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ తనిఖీ చేసింది. పురాతన భవనం ప్రమాదమని భావించి నగరపాలక సంస్థ సదరు భవనసామర్థ్యస్థితిపైబ్యూరోవెరిటాస్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తుంది. 2-3 రోజుల పాటు ఈ సర్వే కొనసాగనుంది. అనంతరం బ్యూరో వెరిటాస్ నివేదిక ఆధారంగా నగరపాలక అధికారులు అవసరమైన చర్యలు తీసుకోనున్నారు. కార్యక్రమంలో బ్యూరో వెరిటాస్ సంస్థ ప్రతినిధులు, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ప్రగతి పనులను వేగవంతం పూర్తి చేయాలి

**పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి**
**రూ.2.30 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**





కల్లూరు, జూలై 18 (శ్రీచక్ర): నగరంలో ప్రగతి పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలో 6 వార్డుల్లో రూ.2.30 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎన్‌క్యాప్ నిధులతో 32, 35వ వార్డుల పరిధిలో చెన్నమ్మ సర్కిల్ నుండి ఏపిఐఐసి కార్యాలయం వరకు రూ.90 లక్షలతో రహదారి విస్తరణ, 36వ వార్డు వై.జంక్షన్ నుండి పెద్దపాడు వరకు రూ.25 లక్షలతో డివైడర్లలో పచ్చదనం పెంపు పనులకు, అలాగే సాధారణ నిధులతో 30వ వార్డులో సుంకులమ్మ ఆలయం నుండి హంద్రీ నది వరకు రూ.49.95 లక్షలతో డిస్పోజబుల్ డ్రైన్, 37వ వార్డు శరీన్ నగర్ నందు రూ.50 లక్షలతో సిసి డ్రైన్, 41వ వార్డు సిద్దార్థ హోమ్ నందు రూ.15 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జయరాముడు, ఎంఈ లీల ప్రసాద్, డిఈఈ క్రిష్ణలత, ఏఈ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 19 వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర

**స్వర్ణాంధ్రలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి**
**బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి**
**నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి**
**తల్లికి వందనం ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి**
**హార్టికల్చర్ ప్లాంటేషన్ ను వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**







కర్నూలు, జూలై 18 (శ్రీచక్ర): జూలై 19 వ తేదిన నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం థీమ్ తో నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర, పి 4 పాలసీ,తల్లికి వందనం, హౌసింగ్, ఉపాధి హామీ అమలు అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం ప్లాస్టిక్ కాలుష్య నివారణ పై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల జల,వాయు కాలుష్యంతో పర్యావరణానికి కలుగుతున్నహాని గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్యం కు సంబంధించి ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ట్రై సైకిల్ రిపేర్ లు ఉంటే చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు.. ట్రై సైకిల్స్ చోట కొత్తవి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పి 4 కి సంబంధించి నిర్వహిస్తున్న గ్రామ సభల్లో బంగారు కుటుంబాల జాబితాను పరిశీలించి, అర్హులైన వారి తో తుది జాబితాను తయారు చేయాలని, అలాగే ఆ కుటుంబాలకు చేయూత అందించే మార్గదర్శులను కూడా గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి బంగారు కుటుంబానికి మార్గదర్శి ని గుర్తించి మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి జూలై 21 నుండి ఆగస్టు 5 వ తేది వరకు బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారి అవసరాలపై సర్వే నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాల దత్తత ఎంతవరకు వచ్చింది అని కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు.. పెండింగ్ లో ఉన్న బంగారు కుటుంబాల దత్తత ను జూలై 31 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..11706 ఇళ్ళ నిర్మాణాలు లక్ష్యంగా నిర్ణయించగా 7964 ఇళ్లు పూర్తయ్యాయని 3742 ఇల్లు ఇంకా పూర్తి కావాల్సిందని కలెక్టర్ తెలిపారు. ఆదోని డివిజన్ లో 1796, పత్తికొండ డివిజన్ లో 1241, కర్నూలు డివిజన్ లో 705 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి కావలసిందని ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇల్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆప్షన్ త్రీ కింద ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులకు జమ చేసిన డబ్బును ఇళ్ల వాడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు మండలంలో 202 పెండింగ్ ఉన్నాయని, గత వారంలో ఒక్క ఇంటి నిర్మాణం మాత్రమే పూర్తి చేయడం ఏంటని కలెక్టర్ హౌసింగ్ ఏఈ పై అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఏ ఈ కి షో కాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు. మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ సబ్ డివిజన్ల లో పురోగతి చాలా వెనుకబడి ఉందని, సంబంధిత హౌసింగ్ డి ఈ లను వివరణ కోరాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. తల్లికి వందనం కు సంబంధించి వచ్చిన గ్రీవెన్స్ లో భూమి ఎక్కువగా ఉందని, లేని ఆస్తులు రావడం, కరెంట్ బిల్లు ఎక్కువగా ఉందని, ఇన్కమ్ టాక్స్ తదితర ఫిర్యాదులు వచ్చాయని, ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..భూమికి సంబంధించి 2783 అర్జీలు వచ్చాయని, అందులో ఇంకా 700 పెండింగ్ ఉన్నాయని, వాటిల్లో ఎక్కువ శాతం కర్నూలు అర్బన్ , రూరల్, కల్లూరు లో పెండింగ్ ఉన్నాయని, 3 రోజులలోపు వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్ లను ఆదేశించారు.. ఫోర్ వీలర్ కి సంబంధించిన గ్రీవెన్స్ లు 545 ఉన్నాయని, 301 పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అదే విధంగా ఇన్కమ్ టాక్స్ కి సంబంధించిన గ్రీవెన్స్ లను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. ఇప్పుడు మూడు నెలల పాటు వర్షాకాలం కాబట్టి తక్కువ మంది పనులకు వచ్చే అవకాశం ఉన్నందున, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రతి కుటుంబానికి 100 రోజులు దినాలు పని కల్పించడం, సగటు వేతనాన్ని అందించడం అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఫామ్ పాండ్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శానిటేషన్ అంశంలో కోసిగి మండలం దుడ్డి గ్రామంలో ఐవీఆర్ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అందుకు సంబంధించిన యాక్షన్ టేకెన్ నివేదికను ఇవ్వడంతో పాటు సంబంధిత పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. అదే విధంగా చిప్పగిరి మండలం బెల్డోన గ్రామంలో కూడా నెగటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అక్కడకు వెళ్ళి ఎంక్వైరీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, డిఇఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు టౌన్ లో ఈవ్ టీజింగ్ కు పాల్పడిన 64 మంది ఆకతాయిలకు కౌన్సిలింగ్

**ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు**
**యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, జూలై 18 (శ్రీచక్ర): కర్నూలు టౌన్ లో మహిళలు, విద్యార్థుల పట్ల ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటివరకు 64 మందికి కౌన్సిలింగ్ చేశారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూల్ డిస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్ , కర్నూల్ టౌన్ లో సిఐ లు ఓ. మహేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మిలు ఆధ్వర్యంలో 11 మఫ్టీ పోలీసు బృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను ఏర్పాటు చేశారు. ఎవరైనా ఆకతాయిలు అసభ్య ప్రవర్తనతో ఈవ్ టీజింగ్ కు పాల్పడినట్లయితే, అట్టి వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ చేస్తున్నారు. కర్నూలు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టల్స్, షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్, తదితర పరిసర ప్రాంతాలలో యాంటీ ఈవ్ టీజింగ్ మఫ్టీ పోలీస్ బృందాలు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజర్స్ ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఉమెన్ హాస్టల్స్, కళాశాలలు, పాఠశాలల బాలికల వసతి గృహాలలో విద్యార్థినిలకు అవగాహన చేస్తున్నారు. యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే లక్ష్యంతో యాంటి ఈవ్ టీజింగ్ బీట్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఎక్కడైనా మహిళలకు, విద్యార్థినిలకు సమస్యలు ఉన్నట్లయితే డయల్ 112 కి కాల్ చేసి నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి యాప్ లేదా శక్తి వాట్సప్ 7993485111 నెంబర్ కి మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పోలీసుల కౌన్సిలింగ్ చేసిన తర్వాత కూడా మరల ఈవ్ టీజింగ్ లకు పాల్పడినట్లయితే ఆకతాయి విద్యార్థుల పై కేసులు నమోదు అయితే ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు. ఇళ్ళ వద్ద తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ప్రవర్తన పట్ల గమనిస్తూ ఉండాలన్నారు. కళాశాలలు, పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థల వద్ద 100 గజాల దూరంలో టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, ఖైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని ఎవరైనా అమ్ముతున్నట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, జూలై 18 (శ్రీచక్ర): అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక రవాణాను పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. హంద్రీ, తుంగభద్ర ఇసుక రీచ్ ల వద్ద అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి పత్రిక లలో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారా, లేదా అని కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆరా తీశారు.. అక్రమ ఇసుక రవాణా పై వస్తున్న వార్తలపై వెంటనే స్పందించి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు వెళ్లి తనిఖీ చేసి కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పటికీ విఆర్ఓ లు సమాచారం ఇవ్వకుండా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.. ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్, ఆర్డీవో భరత్, మైనింగ్ అధికారి రవి చంద్, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు..

## జూలై 19 ముఖ్యమంత్రి పర్యటన

### భద్రతపై పకడ్బందీ ఏర్పాట్లు చేయండి కలెక్టర్ వెంకటేశ్వర్ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అనగాని సత్యప్రసాద్



తిరుపతి, జూలై 18(శ్రీచక్ర)రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 19వ తేదీన తిరుపతిలో జరిగే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను మంత్రి అనగాని సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో భద్రతా ఏర్పాట్లు,కార్యాచరణపై పర్యవేక్షణ చేపట్టారు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,ముఖ్యమంత్రి కార్యాలయ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్,తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు,శ్రీకాళహస్తీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు,మున్సిపల్ కమిషనర్ మౌర్యలతో కలసి శుక్రవారం ఉదయం కలెక్టర్ పర్యటన చేశారు. తూకివాక వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, అలిపిరి, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జూలై 19న ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారని,అనంతరం తిరుపతిలోని ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టంగా ఉండాలని,సంబంధిత అధికారులందరూ విధులు పూర్తిస్థాయిలో నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలసత్వానికి తావులేకుండా ప్రతిఒక్కరూ సమన్వయంగా వ్యవహరించాలని ఆదేశించారు.

## వకుళమాత ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం : టిటిడి ఛైర్మన్ బీ. ఆర్ నాయుడు



తిరుపతి,జూలై 18(శ్రీచక్ర):పాతకాల్వ పేరూరు బండపై వెలసిన వకుళమాత ఆలయానికి భక్తుల రాక పెరుగుతోందని,ఈ ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని టిటిడి ఛైర్మన్ బీ ఆర్ నాయుడు తెలిపారు. పేరూరు వకుళామాత ఆలయాన్ని టీటీడీ ఛైర్మన్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు, క్యూ లైన్లు పరిశీలించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన పనులపై నివేదిక తయారు చేయాలని టిటిడి అధికారులకు సూచించారు. తక్షణం చేపట్టాల్సిన పనుల వివరాలను తమ దృష్టికి తీసుకువస్తే టిటిడి బోర్డులో చర్చించి ఆమోదం తెల్పుతామన్నారు. ఆలయ అధికారులు,అర్చకులు ఛైర్మన్ కు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేపట్టి అమ్మవారి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి,ఏఈవో గోపినాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అదికారులు వసతి గృహాలను సందర్శించండి.

### అధికారులకు ఆర్డిఓ అఖిల సూచిన.





రామచంద్రపురం, జూలై 18( శ్రీచక్ర)డివిజన్ పరిధిలో గల వసతి గృహాలను సందర్శిస్తూ ఉండాలని అధికారులకు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల సూచించారు. ఈ మేరకు ఆర్డిఓ కార్యాలయంలో శుక్రవారం డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఆర్డీవో అఖిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, వాటి స్థితిగతులు పరిష్కారంలో జాప్యానికి గల కారణాలు సమావేశంలో చర్చించారు. అనంతరం డివిజన్ పరిధిలో గల వసతి గృహముల స్థితుగతులుపై చర్చించి తహసిల్దార్, ఎంపీడీవోలు, వసతి గృహములను ఒక సారి సందర్శించాలని ఆర్డీవో అఖిల ఈ సందర్భంగా సూచించారు .ఈ సమావేశంలో డివిజన్ స్థాయి తాసిల్దారులు ఎంపీడీవోలు పోలీసు శాఖ అధికారులు, ఎస్సీ ,ఎస్టీ,నాయకులు డివిఎంసి మెంబర్లు , సాంఘిక సంక్షేమ శాఖ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ?తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా ఉండాలి...




జీలుగుమిల్లి జూలై 18 (శ్రీ చక్ర)గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా ఉండాలని జిల్లా పరిషత్ సి ఇ ఓ .ఎం.శ్రీహరి పంచాయతీ సిబ్బంది కి ఆదేశించారు. మండలంలోని పి.రాజవరం గ్రామం లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని గ్రామానికి చెందిన పలువురు ఐ వి ఆర్ ఎస్ కాల్ చేసి పిర్యాదు చేయగా శుక్రవారం ఆయన గ్రామం లో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం పేరుకుపోయి ఉండటం తో అసహనం వ్యక్తం చేశారు. వెంటనే పంచాయతీ సిబ్బంది తో చెత్త ను ఎత్తించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా ఉండాలని సిబ్బంది కి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ నిఖిల్ మధు శరణ్, సర్పంచ్ సోయం.కాంతమ్మ, పంచాయతీ కార్యదర్శులు అశోక్, రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## గోల్డెన్ టెంపుల్ పేల్చివేస్తామని బెదిరింపు మెయిల్స్.. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అరెస్టు

అమృత్‌సర్: పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమిషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై ప్రకటన చేశారు. పాక్షికంగా సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమిషన్ వెల్లడించారు.



## ఇచ్చిన హామీలను మరచిన కూటమి ప్రభుత్వం

### వైఎస్సార్ సీపి కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్







కాజులూరు, జూలై 18 (శ్రీ చక్ర) ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిన తరువాత అమలు చేయ కుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని వాటి ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలిచేయాలనీ వైఎస్ఆర్ సీపీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కాజులూరులో వైసీపీ మండల అధ్యక్షులు పిల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన అంబేద్కర్ భవన్లో బాబూ ష్యూరిటీ –మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండల స్థాయి వైఎస్ఆర్సిపి శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్ హాజరైయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలిపేందుకే బాబూ షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అమలు సాధ్యం కానీ హామీలను ఇచ్చిన ప్రజలను మోసం చేస్తుందని, రాష్ట్రంలో అరాచకపు పాలన సాగిస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ని ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసేందుకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఈ కార్యక్రమానికి పిలుపు నిచ్చారన్నారు. బాబూ ష్యూరిటీ మోసం గ్యారెంటీకార్యక్రమం ద్వారా ప్రభుత్వ మోసాన్ని అన్ని గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కుడిపూడి శ్రీనివాసరావు, జడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు, కొప్పుల సత్తిబాబు,ఎంపీపీ మాత భారతి మురళి, యాళ్ళ సత్తిబాబు, చిన్నారి,పితాని సుబ్రహ్మణ్యం, పోతురాజు బాబూరావు,పార్టీ కి చెందిన సర్పంచులు ఎంపిటీసీలు అనుబంధ విభాగ అధ్యక్షులు, పార్టీసీనియర్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి

### పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం వేల్పూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్



తణుకు, జూలై 18 (శ్రీచక్ర): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం వేల్పూరు గ్రామంలో ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో కలిసి ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఏడాదిలోనే రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశలో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు వయస్సును ఉద్దేశించి వైసిపి నేతలు ఇష్టానుసారంగా మాట్లాడడం బాధాకరమన్నారు. తమ పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుంచి పై నాయకులు వరకు అందరూ క్రమశిక్షణతో ఉంటారని.. వైసిపి నేతల మాదిరిగా ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయరన్నారు. వైయస్ జగన్ వందేళ్లపాటు బ్రతకాలని తాము కోరుకుంటున్నామని.. ఎందుకంటే ఆయన ఉన్నన్ని రోజులు ప్రజలు తమ వైపే ఉంటారని, తమ ప్రభుత్వం తప్పకుండా ఇలాగే కొనసాగుతుందన్నారు. తనుకు నియోజవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అరెమిల్లి రాధాకృష్ణ ఎంతో కృషి చేస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ ప్రాంతంలో ఎమ్.ఎస్.ఎమ్.ఈ పార్కు ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అంతకుముందు పలు అభివృద్ధి పనులకు మంత్రి, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్రంలో వైసీపీ అనేది ముగిసిన అధ్యాయం: చీఫ్ విప్ జీవీ

### జగన్ తిరిగి అధికారంలోకి రావడం పగటి కల జీవీ 48 మంది లబ్ధిదారులకు రూ.85.05 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వినుకొండ టౌన్ జులై 18 రాష్ట్రంలో వైకాపా అనేది ముగిసిన అధ్యాయం, జగన్ రెడ్డి తిరిగి అధికారంలో రావడం పగటికల అన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఒక్కసారి అవకాశం ఇచ్చి న పాపానికి భరించలేని అరాచకాలతో చెలరేగి పోయిన వైకాపా కథను ప్రజలు ఎప్పుడో ముగిం చారని, ఇప్పుడు జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తామంటూ భ్రమల్లో బెదిరింపులకు పాల్పడు తున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రజలపై రాక్షస పాలన నడిపించిన నాయకుడికి తిరిగి అవకాశం రావాలన్న ఆలోచనే ఆశ్చర్యంగా ఉందన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో శుక్రవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కొందరు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని 48 మంది లబ్ధిదారులకు రూ. 85.05 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఆ సందర్భంగా మీడియాతో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ గడిచిన ఒక్క ఏడాదిలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో 50,250 మందికి రూ. 394 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడాలనే ఒకేఒక్క సంకల్పంతో పని చేస్తున్న ఈ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తోందని, ఇప్పటివరకు వినుకొండ నియోజకవర్గంలో 604 మందికి రూ. 4.72 కోట్లు పంపిణీ చేశామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటల్లోనే సాయం అందించగలుగుతున్నామ న్నారు. ప్రజల్ని కాపాడుకునే ప్రభుత్వానికి, జగన్‌లా వేధించి ప్రాణాలు తీసే వారికి ఇదే తేడా అన్న జీవీ కొన్నిరోజులుగా జగన్, వైకాపా చేస్తున్న రాజకీయ విమర్శలు, పోలీసులపై వారి బెది రింపులను తీవ్రంగా ఖండించారు. అవినీతి, అరాచకం అనే రెండు పదాలలకే కేరాఫ్‌గా మిగిలి పోయిన వైకాపా ప్రజలు బుద్ధి చెప్పినా సైకోల్లానే ప్రవర్తిం చడం ఆశ్చర్యం కలిగిస్తోంద న్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే పోలీసుల సంగతి తేలుస్తామని బెదిరిస్తున్న జగన్ కలలు ఎప్పటికీ తీరే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. దళితులు, బీసీల్ని పొట్టన పెట్టుకున్న దారుణాల్ని మరిచిపోయి మళ్లీ అధికారం అంటున్న జగన్ పార్టీకి ఈసారి సింగిల్ డిజిట్ సీట్లు కూడా వచ్చే అవకాశం లేద ని చురకలు వేశారు. జల్లయ్య, చంద్రయ్య లాంటి బీసీలను వేటకొడవళ్లతో నరికిం చారని, దళితుల డోర్ డెలివరీగా చేసి న నాటి దుర్మార్గాలను జగన్ ఎప్పటికీ కడుక్కోలేరన్నారు. వాటికి శాస్తిగానే ప్రజలు 151 నుంచి 11కి పడేసిన పార్టీకి తిరిగి అధికారం ఎప్పటికీ సాధ్యమయ్యే మాట కాదన్నారు. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రం చీకటిలోకి వెళ్లిపోతుందని ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే 94శాతం స్ట్రైక్ రేట్, 164 స్థానాలతో కూటమికి పట్టం కట్టారని చెప్పారు. ప్రజల ఆ తీర్పును అంగీకరిం చకుండా, అధికారంపై భ్రమలో ఉన్న జగన్, ఆ పార్టీ నేతలు ఇకనైనా ప్రజాస్వామ్య విలువలకు గౌరవం చూపాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రోడ్డులో హైటెక్ సిటీ

అమరావతి, జూలై 18,ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కోసం టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ కీలక సిఫార్సులు చేసింది. అమరావతి రింగ్ రోడ్డులో హైటెక్ సిటీ ఏర్పాటు చేయాలని, కృత్రిమ మేధ, సెమి కండక్టర్ల వంటి అత్యాధునిక పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచించింది. విశాఖ, అనంతపురం, తిరుపతిలో ఐటీ పార్కులు, మెడిసిటీలను అభివృద్ధి చేయాలని పేర్కొంది. ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, టూరిజం రంగాలపై దృష్టి సారించాలని తెలిపింది. పెట్టుబడులకు రాష్ట్రంలో అనేక అవకాశాలున్నాయని టాస్క్ ఫోర్స్ అభిప్రాయపడింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా హైటెక్ సిటీ ఏర్పాటు అంశంపై మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047' లక్ష్యసాధన కోసం దేశంలో అగ్రశ్రేణి పారిశ్రామిక దిగ్గజాలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కోసం ఒక టాస్క్‌ఫోర్స్ కొన్ని సిఫార్సులు చేసింది. అమరావతి రింగ్ రోడ్డులో హైటెక్ సిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. కృత్రిమ మేధ (ఏఐ), సెమి కండక్టర్ల వంటి అత్యాధునిక పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచనలు చేసింది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ ఈ నివేదికను రూపొందించగా.. ఢిల్లీలో విడుదల చేశారు. టాస్క్‌ఫోర్స్ 360 పేజీల నివేదికను తయారు చేసింది.ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, డ్రోన్స్ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపింది. తిరుపతి జిల్లాలోని 'శ్రీ సిటీ' తరహాలో ఇతర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేయాలని సూచించింది. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో ఐటీ పార్కులు ఏర్పాటు చేయాలని పేర్కొంది. పరిశోధన సంస్థలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని సిఫారసు చేసింది. అమరావతి చుట్టుపక్కల మెడిసిటీని అభివృద్ధి చేయాలని కూడా తెలిపింది. రాష్ట్రంలోని జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచనలు చేసింది. విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి వంటి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం వంటి రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ అంటే ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాలు తయారు చేసే పరిశ్రమలు.. వీటితో పాటు బ్లూ ఎకానమీ, రోబోటిక్స్, లైఫ్ సైన్సెస్, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్, ఏఐ వంటి వాటిపై కూడా దృష్టి పెట్టాల్సి ఉంటుందని సూచనలు చేశారు. థీమ్ ఆధారిత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం.. నైపుణ్యాభివృద్ధి కూడా అవసరమన్నారు. పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలంటున్నారు. చంద్రబాబు ప్రతిపాదించిన పీ4 విధానం రాష్ట్ర అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందని.. ఇలాంటి మంచి ఆలోచనలను రాష్ట్రం వెంటనే తీసుకోవాల్నారు.'ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ (ఏఎంటీజెడ్) ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి. లైఫ్‌సైన్సెస్, టెక్నాలజీ రంగాల్లో మంచి అవకాశాలను అందుకోవడానికి ప్రపంచ స్థాయి సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలి. సెమీకండక్టర్లు, ఫ్యాబ్స్, డిస్‌ప్లే యూనిట్‌లు, ఎనర్జీ స్టోరేజ్, సోలార్ సెల్స్ వంటి ఆధునిక ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ పరిశ్రమలను నెలకొల్పడంపై శ్రద్ధ పెట్టాలి. అప్పులు అభివృద్ధికి అడ్డు రాకుండా చూసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనేక అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, జీవశాస్త్ర సాంకేతికత, లాజిస్టిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్, నీలి ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టవచ్చు' అంటున్నారు. మరి ఏపీ ప్రభుత్వం హైటెక్ సిటీ ఏర్పాటు సూచనపై ఎలా స్పందిస్తుందన్నది చూడాలి.

# వేటు పడాల్సిందే

అనంతపురం జూలై 18, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి. జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ చేస్తుండటంతో పాటు చర్యలు కూడా తీసుకుంటుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా నాలుగేళ్లు ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.. టెక్కలి ఇన్ ఛార్జి, వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి జగన్ సస్పెండ్ చేశారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ యాక్టివ్ గా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఆయన వ్యక్తిగత జీవితంలో తీసుకున్న నిర్ణయంతో ఆయనను పార్టీ నుంచి పక్కకు తప్పించారు. దువ్వాడ శ్రీనివాస్ జగన్ వీర భక్తుడు. జగన్ అంటే ఒకరకంగా ప్రాణం. అందుకే అధికారంలోకి రాగానే దువ్వాడ శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా మొన్నటి ఎన్నికల్లో టెక్కలి టిక్కెట్ కూడా ఇచ్చారు. అయితే కూటమి ప్రభంజనంలో ఓటమి పాలయ్యారు. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో తలెత్తిన పరిణామాల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఇక తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీ నుంచి సీనియర్ నేతలను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం కూడా సంచలనంగా మారింది. హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉంది. అక్కడ వైసీపీ నేతలు నవీన్ నిశ్చల్ , వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. హిందూపురం వైసీపీ సీనియర్ నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్న ఫిర్యాదులపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. సీనియర్ నేతల సస్పెన్షన్ జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నిజానికి ఇద్దరినీ పిలిచి జగన్ మాట్లాడవచ్చు. కానీ అలాంటిదేమీ లేకుండానే మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్.. అన్న రీతిలో



సస్పెన్షన్ వేటు వేయడం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోని వైసీపీలోనూ హాట్ టాపిక్ గా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసీపీకి చెందిన ఇద్దరు కీలక నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలక నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని వైసీపీ సస్పెండ్ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని.. క్రమశిక్షణావళిని ఉల్లంఘించారనే ఆరోపణలు రావటంతో వైసీపీ ఈ నిర్ణయం తీసుకుంది. వైసీపీ క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు వైఎస్ జగన్ నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.అయితే 2029 ఎన్నికల్లో హిందూపురం వైసీపీ అభ్యర్థిగా తనకే టికెట్ వస్తుందని ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో నవీన్ నిశ్చల్ బహిరంగ ప్రకటన చేశారు. నవీన్ నిశ్చల్ బహిరంగ ప్రకటనపై వైసీపీలోని మరోవర్గమైన దీపిక వర్గం అసంతృప్తి గురైనట్లు తెలిసింది. దీనిపై ప్రస్తుతం హిందూపురం నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జిగా ఉన్న దీపిక ఫిర్యాదుతోనే నవీన్ నిశ్చల్ మీద సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం. 2024 ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ నుంచి నందమూరి బాలకృష్ణ, వైసీపీ నుంచి దీపిక పోటీ చేయగా.. బాలయ్య వరుసగా మూడోసారి గెలుపొంది, హ్యాట్రిక్ కొట్టారు. అయితే నవీన్ నిశ్చల్, వేణుగోపాల్ రెడ్డి చాలా ఏళ్లుగా వైసీపీలో కొనసాగుతున్నారు. నవీన్ నిశ్చల్ హిందూపురంలో బలమైన నేతగా గుర్తింపు పొందారు. అలాంటి వ్యక్తిని సస్పెండ్ చేయటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిందిపార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదన్న హెచ్చరికలను జగన్ జారీ చేసినట్లయింది. అనేక జిల్లాల్లో వైసీపీ నేతలు అధికార టీడీపీ, జనసేన నేతల్లో కలసిపోయి తమ వ్యాపారాలను నిర్వహించుకుంటూ పార్టీ కార్యక్రమాలను పక్కన పెడుతున్నారని తెలిసింది. రాయలసీమలోనే కాకుండా కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సయితం వైసీపీ నేతలు అధికార పార్టీ నేతలతో కలసి పోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలను చేయడం లేదన్న నివేదికలు అందుతుండటంతో ఇక స్పేర్ చేస్తే పార్టీకి ఇబ్బంది కలుగుతుందని భావించిన జగన్ యాక్షన్ కు దిగినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఇకపై పార్టీ కోసం పనిచేయని వారిని, పార్టీ లైన్ కు వ్యతిరేకంగా పనిచేసిన వారిని తొలగించాలని జగన్ తీసుకున్న నిర్ణయం సంచలనమే కదా? ఇంకా ఎవరిపై వేటు పడుతుందోనన్న టెన్షన్ వైసీపీ నేతల్లో నెలకొంది

# గ్రీన్ సిగ్నల్ కోసం వెయిటింగ్

విజయవాడ, జూలై 18,తెలుగుదేశం పార్టీ ఫుల్లు ప్యాకప్ అయింది. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 175 నియోజకవర్గాల స్థానంలో 225 నియోజకవర్గాలకు చేరుకుంటాయి. అంటే దాదాపు యాభై నియోజకవర్గాలు పెరుగుతాయి. కానీ తెలుగుదేశం పార్టీని చూస్తే హౌస్ ఫుల్ అయింది. సైకిల్ ఎక్కినా ప్రయోజనం లేదు. ఇప్పటికే ఓడిపోయి కొందరు.. టిక్కెట్ రాక మరికొందరు వచ్చే ఎన్నికల్లోనైనా నియోజకవర్గాల సంఖ్య పెరగడంతో తమకు టిక్కెట్ దక్కుతుందేమోనన్న ఆశతో ఉన్నారు. దీనికి తోడు తెలుగుదేశం పార్టీలో కొత్త తరం వచ్చేస్తుంది. అంతేకాకుండా అనేక సమీకరణాలను తీసుకుని చంద్రబాబు టిక్కెట్ ఇచ్చే వీలుంది. చివర వరకూ టిక్కెట్ దక్కడం కష్టమే.. గత ఎన్నికల్లో సీనియర్ నేతలకు కూడా టిక్కెట్లు దక్కలేదు. దేవినేని ఉమ, జవహర్ లాంటి వాళ్లకే టిక్కెట్లు దక్కలేదు. ఇక్కడ కేవలం విధేయత మాత్రమే కారణం కాదన్నది తెలుగుదేశం పార్టీ నేతలకు అర్థమయింది. అక్కడ చివరి నిమిషంలో ఆర్థికంగా బలమైన వారు, ఎన్ఆర్ఐలు, సామాజికవర్గాల సమీకరణాలతో టిక్కెట్లు సొంతం చేసుకుంటారని గత ఎన్నికల సమయంలోనే స్పష్టమయింది. దీంతో జనసేన అయితే తమకు సేఫ్ ప్లేస్ అని చాలా మంది నమ్ముతున్నారట. ఎక్కువ మంది టీడీపీ, బీజేపీ నేతలు ఇప్పుడు జనసేన వైపు చూస్తున్నారట. వైసీపీ నేతలు ఎలాగూ చూస్తారు. కానీ కూటమి పార్టీలోని మిత్రపక్షాల నేతలే జనసేన వైపు చూస్తున్నారని సమాచారం. జనసేన పార్టీ అయితే రెండు అడ్వాంటేజీలున్నాయి. ఒకటి ఖచ్చితంగా తాము కోరుకున్న చోట టిక్కెట్ దక్కుతుంది. అక్కడ టీడీపీ నుంచి బలమైన నేత ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా టిక్కెట్ పొందే వీలుందని అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా సీట్లు దక్కకపోయిన తాము ఈసారి ఆ ఛాన్స్ మిస్ చేయదల్చుకోలేదు. అందుకే ఇప్పటికే కొందరు టీడీపీ నేతలు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు టచ్ లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎన్నికల్లో చివరి నిమిషంలో టీడీపీ నుంచి వెళ్లి భీమవరం టిక్కెట్ సాధించుకున్న పులపర్తి రామాంజనేయులు ఎమ్మెల్యేగా గెలిచారు. అలాగే అనపర్తి నియోజకవర్గం నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆ నియోజకవర్గం బీజేపీకి కేటాయించడంతో అందులో చేరి ఎమ్మెల్యే అయిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. అవనిగడ్డ నుంచి బుద్ధాప్రసాద్ కూడా చివరి నిమిషంలో టీడీపీ నుంచి జనసేనలో చేరి టిక్కెట్ తెచ్చుకున్నారు. అందుకే ఇప్పటి నుంచే జనసేన పార్టీలో చేరేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారని తెలిసింది. కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన ఇద్దరు కమ్మ సామాజికవర్గం నేతలతో పాటు రాయలసీమలోని రెడ్డి సామాజికవర్గం నేతలతో పాటు ఉత్తరాంధ్రకు చెందని టీడీపీ సీనియర్ నేతలు ఇద్దరు జనసేనలో చేరేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని తెలిసింది. వీరంతా టీడీపీకి సంబందించిన సీనియర్ నేతలే కావడం విశేషం. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ దక్కుతుందో లేదో? తెలియక ముందే ఇప్పుడే చేరి ఆ నియోజకవర్గాన్ని ఫిక్స్ చేసుకుంటే మంచిదన్న ఆలోచనలో ఉన్నారు. మొత్తం మీద రానున్న కాలంలో జనసేన పార్టీలోకి నేతల తాకిడి పెరిగే అవకాశముంది. అయితే పవన్ కల్యాణ్ ఏ మేరకు వారి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్నది చూడాల్సి ఉంది.

# మంత్రుల పనితీరుపై అసంతృప్తి...

విజయవాడ, జూలై 18,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల చేసిన హెచ్చరికలు మంత్రులపైన బాగానే పనిచేస్తున్నట్లు కనిపిస్తుంది. మంత్రులు యాక్టివ్ అయ్యారు. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో మంత్రులు యాక్టివ్ గా లేకపోతే కొత్త వారు వస్తారని చేసిన హెచ్చరికలతో అమాత్యులు పరుగులు పెడుతున్నారు. మొన్నటి వరకూ అనావృష్టి ఇప్పుడు అతి వృష్టిలా మారిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. విపక్షాలు చేసే విమర్శలకు సరైన సమాధానం చెప్పడం లేదని, కౌంటర్ ఇవ్వడానికి కూడా సమయం లేదా? అని మంత్రులను చంద్రబాబు ప్రశ్నించడంతో ఇక వేగంగా రియాక్ట్ అవుతున్నారు అమాత్యులు. చంద్రబాబు హెచ్చరికలతో తమ పదవి ఎక్కడ ఊడుతుందేమోనన్న భయం వారిని పరుగులు పెట్టిస్తుంది. జగన్ మీడియా సమావేశం తర్వాత... నిన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ అలా మీడియా సమావేశం పెట్టి ప్రభుత్వంపై విమర్శలు, హామీలు అమలు చేయలేదని, అధికారులకు, చంద్రబాబు వార్నింగ్ లు ఇస్తూ చేయడంపై వెనువెంటనే మంత్రులు రియాక్ట్ అయ్యారు. పోటీ పడి మరీ మీడియా సమావేశాలు పెట్టి జగన్ ను ఒక ఆటాడుకున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు దాదాపు మంత్రులు ఎక్కడ పర్యటనలో ఉన్నప్పటికీ కొందరు హడావిడిగా అమరావతికి వచ్చి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశాలు పెడితే మరికొందరు తమ జిల్లా కేంద్రం నుంచి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ విమర్శలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇందుకోసం జగన్ మీడియా సమావేశాన్ని మొత్తం చూసి అందులో ప్రభుత్వంపైనా, చంద్రబాబుపైన చేసిన విమర్శలను ఖండించార. అయితే మంత్రుల విషయంలో ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిన చంద్రబాబు వారికి ఉద్వాసన తప్పదని మాత్రం పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలో అత్యధిక మంది గెలవడంతో అందరికీ అవకాశం ఇవ్వాల్సి ఉంటుందని, అందులో భాగంగా ఖచ్చితంగా మంత్రివర్గ విస్తరణ జరుపుతారని అంటున్నారు. అయితే అది ఎప్పుడనేది ఇప్పుడు చెప్పలేకపోయినా రెండేళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేస్తారా? లేదా ముందుగానే చేపడతారా? అన్నది మాత్రం తెలియక అమాత్యులు ఆందోళనలోనే ఉన్నారు. మూడు రోజుల క్రితం చంద్రబాబు రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను కలిశారు. మర్యాదపూర్వకంగానే గవర్నర్ ను కలిసినా విస్తరణకు సంబంధించి అన్న అనుమానంతో మంత్రులు ఒకింత ఆందోళనకు గురయ్యారని తెలిసింది. కేవలం ప్రతిపక్ష పార్టీ విమర్శలకు మాత్రమే కౌంటర్ ఇచ్చి ఊరుకుంటే సరిపోదంటున్నారు. మంత్రుల బాధ్యతలు చాలా ఉన్నాయి. శాఖలపై పట్టు సంపాదించుకోవడంతో పాటు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ తమ శాఖకు సంబంధించిన నిధులు ఏమేం ఖర్చు పెట్టారు? ప్రభుత్వం ఇప్పటి వరకూ ఏడాది కాలంలో చేసిన మంచిపనులు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను కూడా వివరించాలి. దీనికి తోడు ముఖ్యమైనది కార్యర్తలను కలుపుకుని పోవడంతో పాటు తమకు కేటాయించిన జిల్లాల్లో కూటమి పార్టీలు, తెలుగుదేశం పార్టీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించడంలో విఫలమవ్వడాన్ని కూడా చంద్రబాబు పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశాలున్నాయంటున్నారు. అందుకే మంత్రులు కేవలం కౌంటర్లు మాత్రమే కాదు...కాంట్రావర్సీలు లేకుండా చేయడంలో కూడా సత్తా చూపాల్సి ఉంటుందట.

# నేత్రపర్వంగా అప్పన్న సహస్ర నామార్చన

విశాఖపట్నం,శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్ర నామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు

# అడ్డంగా ఇరుక్కున్న వినూత

తిరుపతి, జూలై 18,సూక్ష్మ పరిమాణంలో ఉండే చీమ భారీగా ఉండే ఏనుగు.. గొప్పగా ఆలోచించే మనిషి.. ఎవరిదైనా ప్రాణమే. ఆ ప్రాణానికి ప్రమాదం ఏర్పడితే.. ఆ ప్రాణం గాలిలో కలిసిపోతే తిరిగి తీసుకురావడం కష్టం. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితేనే చాలా బాధపడిపోతాం.. ప్రాణం పోయిందని కన్నీరు పెడతాం. మనుషులే కాదు జంతువులు కూడా తమ తోటి జంతువుల ప్రాణాలు పోతే కన్నీరు పెడతాయి. గుండెలు అవిసే విధంగా రోదిస్తుంటాయి. ప్రమాదవశాత్తు ప్రాణాలు పోతేనే అలా ఉంటే.. కావాలని ప్రాణాలు తీస్తే ఎలా ఉంటుంది.. ప్రాణాలు కోల్పోతున్న వ్యక్తి బాధ ఎలా ఉంటుంది? వ్యక్తిని కోల్పోయిన ఆ కుటుంబం బాధ ఎలా ఉంటుంది? అలాంటి కష్టం పగవారికి కూడా రావద్దు అనిపిస్తుంది కదా..నమ్మిన పాపానికి.. ఇన్ని సంవత్సరాలపాటు నమ్మిన బంటుగా ఉన్న పాపానికి రాయుడు అనే యువకుడిని శ్రీకాళహస్తి గ్లాస్ పార్టీ మాజీ ఇంచార్జ్ కోట వినూత, ఆమె భర్త, ఇంకా కొంతమంది వ్యక్తులు అంతం చేశారు.. అంతేకాదు అతడి మృతదేహాన్ని చెన్నైలో పడేశారు. అతడిని అంతం చేసిన తర్వాత ఏదో ఘనకార్యం చేసినట్టు వినూత, ఆమె భర్త భారీ వాహన శ్రేణి మధ్య సొంత ప్రాంతానికి వచ్చారు. శ్రీనివాస రాయుడు చేతి మీద ఉన్న పచ్చబొట్టు ఆధారంగా చెన్నై పోలీసులు ఈ కేసును చేదించారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో వినూత, ఆమె భర్త, ఇతర నిందితులు ఉన్నారు. పోలీసుల విచారణలో వారు చెబుతున్న విషయాలు సంచలనంగా మారుతున్నాయి. పనిలో పనిగా ఫ్యాన్ పార్టీ అనుకూల మీడియా మరిన్ని విషయాలను రాబట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే శ్రీనివాసరాయుడు సోదరి, నానమ్మ, ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి కొన్ని కీలక విషయాలను రాబట్టింది.శ్రీనివాస రాయుడు సోదరిని పోలీసులు విచారణ నిమిత్తం పిలిచారు. పోలీసులు కొన్ని ప్రశ్నలు అడిగారు. వాటికి ఆమె స్పష్టంగా సమాధానం చెప్పింది. తన వద్ద ఉన్న ఆధారాలు కూడా ఇచ్చింది. ఇదే క్రమంలో పోలీసుల విచారణ అనంతరం బయటికి వచ్చిన ఆమె విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పింది..” శ్రీనివాస రాయుడిని అంతం చేసిన తర్వాత ఈ విషయం మాకు తెలిసింది. మాకు కోట వినూత నుంచి ఫోన్ వచ్చింది. 30 లక్షలు ఇస్తాం.. ఈ విషయాన్ని మర్చిపో అన్నారు. దానికి మేము లొంగలేదు. మాకు డబ్బు అవసరం లేదు. వినుత చెప్పినట్టు మా సోదరుడు ప్రత్యర్థి పార్టీ వద్ద డబ్బు తీసుకొని ఉంటే.. అది ఎక్కడికి వెళ్ళింది? ఆ డబ్బు ఏ ఖాతాలో ఉంది? ఒకవేళ ఆయన డబ్బు ఇస్తే ఏ రూపంలో ఇచ్చాడు? ఇవన్నీ మాకు తెలియాలి.

మా విషయంలో పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలి. న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. మేము న్యాయం కోసం మాత్రమే పోరాడుతున్నాం.. సోదరుడి ప్రాణానికి వెల కడుతున్నారు. ఇటువంటి పద్ధతి మంచిది కాదని” శ్రీనివాస రాయుడు సోదరి విలేకరులతో పేర్కొంది. ఇక దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. మొత్తంగా ఈ వ్యవహారంలో వినూత, ఆమె భర్త మరింత ఇరుక్కుపోయే అవకాశం కనిపిస్తోంది.ఇక ఇప్పటి సోషల్ మీడియా కాలంలో కొంతమంది రాజకీయ నాయకులు తాము చేసిన తప్పుల వల్ల తమ పొలిటికల్ లైఫ్ నే కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం శ్రీకాళహస్తి జనసేన మాజీ ఇంచార్జి కోటా వినూత తన వద్ద గతంలో పనిచేసిన మాజీ డ్రైవర్ ను అంతం చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినూత పేరును శ్రీనివాసరాయుడు తన చేతి మీద పచ్చబొట్టు పొడిగించుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆ పచ్చబొట్టు ఆధారంగానే చెన్నై పోలీసులు శ్రీనివాసరాయుడు కేసులో కీలక పురోగతి సాధించారు. ఆ తర్వాత ఏం జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కోటా వినూత చేసిన తప్పు వల్ల ఆమె రాజకీయ జీవితమే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది..గతంలో వైసిపిలో ఉన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కూడా దివ్వెల మాధురితో ఏర్పరచుకున్న సంబంధం వల్ల అభాసుపాలయ్యారు. ఆయన చేస్తున్న వ్యవహారాల వల్ల కుటుంబ సభ్యులు ఈసడించుకున్నారు. గొడవ కూడా పడ్డారు.. చివరికి దువ్వాడ శ్రీనివాస్ వారి మీద గొడవ కూడా దిగారు.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ పంచాయతీ జరగడంతో శ్రీనివాస్ రాజకీయ జీవితం ఒక్కసారిగా మారిపోయింది. ఇక ఇటీవల ఆయన కొనసాగుతున్న పార్టీ నుంచి సస్పెండ్ కావలసి వచ్చింది. దీంతో ఇప్పుడు ఆయన రాజకీయ జీవితం నాలుగు రోడ్ల కూడలిలో ఉంది. ఎప్పుడు ఎటువంటి మలుపు తీసుకుంటుందో తెలియడం లేదు..కోటా వినూత, దువ్వాడ శ్రీనివాస్ మాత్రమే కాదు.. ఇంకా చాలామంది రాజకీయ నాయకులు ఇటువంటి తెరచాటు బంధాల వల్ల తమ పొలిటికల్ లైఫ్ కోల్పోయారు. నాయకుల తెరచాటు సంబంధాలను వారి దగ్గర వ్యక్తులే బయటికి తెలిసేలా చేయడం విశేషం. ఆ వ్యవహారాలను వివిధ రూపాలలో ప్రత్యర్థులు బయట పెట్టడం గమనార్హం.కోట వినూత ఫైర్ బ్రాండ్ గా శ్రీకాళహస్తి ప్రజలకు సుపరిచితమే. పైగా వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఈమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన నిరసన కార్యక్రమాలు అప్పట్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచాయి.

# డ్రైనేజ్ కాలువలో పడేసిన నవజాత మగ శిశువు మృతి.

అనకాపల్లి , చోడవరం మండలం అంబేరిపురం గ్రామంలో నవజాత శిశువును మురుకు కాలవలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పూట పడేశారు పూర్తిగా అవయవాలతో పుట్టిన శిశువును కాలువలో ఉండడం చూసిన గ్రామస్తులు సమాచారం తెలుసుకున్న చోడవరం సీఐ అప్పలరాజు తన సిబ్బందితో దర్యాప్తు చేస్తున్నారు అనకాపల్లి డిఎస్పి శ్రావణి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు పంచాయతీ, రెవెన్యూ వైద్యాధికారులు అంగనవాడి,ఆశా కార్యకర్తల తో విచారణ చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్పోర్ట్స్ న్యూస్

## బీసీసీఐ ఆదాయం 9,741.7 కోట్లు! బంగారు బాతుగా ఐపీఎల్!



క్రికెట్ రిచెస్ట్ క్రికెట్ బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలిచరిత్ర సృష్టించింది. సంపదను సృష్టించడంలో మరోసారి రారాజుగా నిలిచింది. క్రికెట్ పెద్దన్నగా ప్రపంచాన్ని శాసిస్తున్న బీసీసీఐ.. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో సగం కంటే ఎక్కువ ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ద్వారానే రావడం గమనార్హం. ప్రస్తుతం బీసీసీఐ వద్ద సుమారు రూ. 30 వేల కోట్లు సేవింగ్స్‌గా ఉ ండగా.. వీటి మిత్తి(వడ్డీ) ద్వారానే ఏడాదికి బోర్డు ఖాతాలో రూ. 1000 కోట్లు జమవుతున్నాయి. ప్రస్తుతం ఈ లెక్కలు క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాయి.బీసీసీఐకి ఐపీఎల్ బంగారు బాతుగా మారింది. బోర్డు ఆర్జించిన వార్షిక ఆదాయంలో ఐపీఎల్ వాటా 59 శాతంగా ఉంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ ద్వారానే రూ. 5,761 కోట్లు బోర్డు ఖాతాలో చేరాయి. 2007లో ప్రారంభమైన ఐపీఎల్..బీసీసీఐ తలరాతను పూర్తిగా మార్చేసింది. కేవలం ఫ్యూయర్ షిప్, ప్రతిభ కలిగిన ఆటగాళ్లను వెలికి తీయడమే కాకుండా ఆర్థికంగా బోర్డుకు కీలకంగా మారింది. ఈ టోర్నీ మీడియా హక్కుల ద్వారానే బీసీసీఐ కోట్ల రూపాయాలను ఆర్జిస్తోంది. ప్రతిభ కలిగిన దేశవాళీ ఆటగాళ్లకు కూడా ఐపీఎల్ ఓ వేదికగా మారింది. సీజన్ సీజన్‌కు మరింత అభివృద్ధి చెందుతూ బ్రాడ్‌కాస్టర్స్, స్పాన్సర్స్ నుంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంటుంది.ఐపీఎల్ కానీ మీడియా హక్కుల ద్వారా బోర్డు అదనంగా రూ. 361 కోట్లను ఆర్జించింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా బోర్డుకు రూ. 378 కోట్లు వచ్చాయి. రూ. 30వేల కోట్ల సేవింగ్స్ నుంచి దాదాపు రూ. 1000 కోట్ల వడ్డీ వచ్చింది.

ఐపీఎల్: రూ. 5, 761 కోట్లు(59.1 శాతం)
ఐసీసీ షేర్: రూ.1042 కోట్లు(10.7 శాతం)
సేవింగ్స్ వడ్డీ: రూ. 987 కోట్లు(10.1 శాతం)
ఐపీఎల్ మినహా మీడియా రైట్స్: రూ. 361 కోట్లు (అంతర్జాతీయ మ్యాచ్‌లు) (3.9 శాతం)
డబ్ల్యూపీఎల్: రూ. 378 కోట్లు (3.9 శాతం)
టికెట్లు, కమర్షియల్ రైట్స్(హోమ్ మ్యాచ్‌లు): రూ. 361 కోట్లు(3.7 శాతం)

ప్రతీ ఏడాది పెరుగుతున్న ఆదాయం..

ఏడాది ఏడాదికి బీసీసీఐ ఆదాయం పెరుగుతుందే తప్పా తగ్గడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,360 కోట్లు ఆర్జించిన బీసీసీఐ.. 2022-23లో రూ. 6820 కోట్లను రాబట్టింది. ఇప్పుడు ఏకంగా రూ.9,741.7 కోట్లను ఆర్జించింది. గత రెండేళ్లలో బీసీసీఐ ఆదాయం రూ.5 వేల కోట్లు పెరిగింది. ఐపీఎల్ మీడియా రైట్స్, కమర్షియల్ ఒప్పందాలతోనే ఈ పురోగతి సాధ్యమైంది.

## బుమ్రా కాదు.. అతనే టీమిండియా బౌలింగ్ సింహం: అసిస్టెంట్ కోచ్



టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు కురిపించాడు. సిరాజ్.. టీమిండియా బౌలింగ్ సింహం అని కొనియాడాడు. అతని అంకిత భావం, పోరాట స్ఫూర్తి అద్భుతమన్నాడు. సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టమని తెలిపాడు. ఎన్ని ఓవర్లు వేసినా అలిసిపోడని, జట్టు కోసం అదనపు బాధ్యత తీసుకునేందుకు ఎప్పుడూ ముందుంటాడని చెప్పుకొచ్చాడు.ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్ 32 సగటుతో 13 వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో (6/70) ఆరు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్ టెస్ట్‌లో బ్యాట్‌తోనూ జడేజాతో కలిసి టీమిండియా విజయం కోసం పోరాడాడు. కానీ దురదృష్టవశాత్తు ఆఖరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. నాలుగో టెస్ట్ బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనుంది. మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ర్యాన్ టెన్ డస్కాటే.. సిరాజ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ ప్రశంసల జల్లు కురిపించాడు. ' మహమ్మద్ సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టం. ఒక ఫాస్ట్ బౌలర్‌గా అతని నుంచి మనం ఆశించే ఫలితం ఎప్పుడూ రాకపోవచ్చు. కానీ మనస్ఫూర్తిగా చెబుతున్నా అతను ఓ సింహం. అతను బంతిని అందుకున్న ప్రతీసారి ఏదో జరగబోతుందని అనిపిస్తుంది. అతను ఎప్పుడూ వర్క్‌లోడ్‌ను తగ్గించుకునేందుకు ప్రయత్నించడు. అయితే అతని పనిభారాన్ని జాగ్రత్తగా సమన్వయం చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. అతను అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి కావాల్సిన ఫిట్‌నెస్‌తో ఉన్నాడా? అనేది మేం నిర్ధారించుకోవాలి. కొన్నిసార్లు అతను ఆడటానికి సిద్దంగా ఉన్నా.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా రెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది.'అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు.ఇలాంటి ఆటగాళ్లు చాలా అరుదు..మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌తో చివరి మ్యాచ్‌కు సంబంధించిన బౌలింగ్ కాంబినేషన్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ర్యాన్ టెన్ తెలిపాడు. 'మ్యాచ్ టైమ్ వరకు బౌలింగ్ కాంబినేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటాం. ముఖ్యంగా అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే విషయాన్ని పరిశీలుస్తున్నాం. అతను మా ప్రణాళికలో ఉన్నాడు. కానీ పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉ ంటుంది. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తరహాలోనే సిరాజ్ ఎప్పుడూ ఎక్స్‌ట్రా ఓవర్ వేసేందుకు సిద్దంగా ఉంటాడు. ఇలాంటి అటిట్యూడ్‌తో ఉండే ఆటగాళ్లు చాలా అరుదు. కొన్నిసార్లు సిరాజ్ బాధ్యత తీసుకునే ప్రయత్నం చేసినా.. అడ్డుకోవాల్సిన బాధ్యత మేనేజ్‌మెంట్‌పై ఉంది.'అని ర్యాన్ టెన్ డస్కాటే తెలిపాడు.భారత్ నుంచి ఒకే ఒక్కడు..2023 నుంచి టీమిండియా 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా ఇందులో సిరాజ్ 24 మ్యాచ్‌లు ఆడాడు. అతను ఇప్పటి వరకు 569.4 ఓవర్లు బౌలింగ్ చేశాడు. మరే భారత బౌలర్ కూడా ఇన్ని ఓవర్లు వేయలేదు. ఈ రెండేళ్ల సమయంలో ప్రపంచ క్రికెట్‌లో సిరాజ్ కంటే ముందు ప్యాట్ కమిన్స్(721.2 ఓవర్లు), మిచెల్ స్టార్క్(665.1) మాత్రమే ఎక్కువ బౌలింగ్ చేశారు. ఈ గణంకాలే సిరాజ్ ఫిట్‌నెస్‌కు అద్దం పడుతున్నాయి.

## కెప్టెన్‌గా నితీష్ కుమార్ రెడ్డి!

టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డికి ప్రమోషన్ దక్కింది. అప్‌కమింగ్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) 2025లో ఈ విశాఖ కుర్రాడు భీమవరం బుల్స్‌ను నడిపించబోతున్నాడు. ఈ విషయాన్ని ఆ ఫ్రాంచైజీ శుక్రవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఏపీఎల్ 2025 మెగా వేలంలో నితీష్ కుమార్ రెడ్డిని భీమవరం బుల్స్ రూ.10 లక్షలకు కొనుగోలు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి తన కెరీర్‌లో ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్‌లోనూ కెప్టెన్సీ చేయలేదు. భీమవరం బుల్స్‌కే తొలిసారి సారథ్యం వహించబోతున్నాడు.గత సీజన్‌లో నితీష్.. గోదావరి టైటాన్స్ జట్టుకు ఆడాడు. గోదావరి టైటాన్స్ అతన్ని రూ.15.6 లక్షల రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది. ఏపీఎల్



చరిత్రలోనే ఇది అత్యధిక ధర కావడం గమనార్హం. ఐపీఎల్‌లో నితీష్ కుమార్ రెడ్డి సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన నితీష్.. ఐపీఎల్ 2025లో మాత్రం తీవ్రంగా నిరాశపర్చాడు. ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌లు ఆడిన నితీష్..22.75 సగటుతో 131 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో 2 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. అతని వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలపై ప్రభావం చూపింది.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా ఆగస్ట్ 8 నుంచి 24 వరకు జరగనుంది. ఈ లీగ్‌లో ఈ సారి కొత్తగా మొత్తం 7 జట్లు తలపడుతున్నాయి. ఇది ఏపీఎల్ నాలుగో సీజన్ కాగా.. పాత 6 జట్లను రద్దు చేసి కొత్తగా 7 జట్లను ప్రవేశపెట్టారు. జూలై 14న విశాఖ వేదికగా వేలం నిర్వహించగా.. 520 మంది ఆటగాళ్ల పాల్గొన్నారు. నితీష్ కుమార్ రెడ్డితో పాటు టీమిండియా వెటరన్ బ్యాటర్ హనుమ విహారి, వికెట్ కీపర్ కేఎస్ భరత్ ఈ లీగ్ ఆడుతున్నారు. ఈ ఇద్దరితో పాటు ఆంధ్ర రంజీ స్టార్స్, ఐపీఎల్ ప్లేయర్స్ షేక్ రషీద్, రికీ భూయి, పైల అవినాష్,త్రిపురణ విజయ్, సత్యనారయణ రాజులు కూడా బరిలోకి దిగుతున్నారు.

## జడ్డూ పోరాటపటిమ అద్వితీయం: గంభీర్ ప్రశంసలు



ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న భారత్ 1-2 తేడాతో సిరీస్‌లో వెనుకంజలో ఉంది. లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా.. బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఇక లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్ట్ సర్వత్ర ఉత్కంఠభరితంగా సాగింది. అందుకు కారణంగా భారత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా  ప్రధాన బ్యాట్స్‌మెన్లు అందరూ ఔట్ అయిన వేళ.. తానొక్కడే జట్టును విజయ తీరాలకు చేర్చేందుకు కృషి చేశాడు. 181 బంతులు ఎదురుకొని 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కానీ, ఆఖర్లో సిరాజ్ అనూహ్యరీతిలో ఔట్ కావడంతో ఇంగ్లండ్ మ్యాచ్‌లో విజయం సాధించింది.అయితే సునీల్ గవాస్కర్, అనిల్ కుంబ్లే వంటి సీనియర్లు జడేజా ఆట తీరుపై విమర్శలు చేశారు. జడేజా ఇంకాస్త వేగంగా ఆడి ఉంటే ఫలితం వేరేలా ఉందని అన్నారు. అయితే కొందరు మాత్రం జడేజా ఆట తీరును ప్రశంసించారు. తాజాగా జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా జడేజా ఆటను మెచ్చుకున్నారు. లార్డ్స్ టెస్ట్‌లో జడేజా పోరాటపటిమ అద్వితీయం అయిన ఆయన కొనియాడారు. డ్రెస్సింగ్ రూంలో ఇందుకు సంబంధించిన వీడియోని ఇండియన్ క్రికెట్ టీం సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. ఇందులో జడేజాను సిరాజ్ కూడా ప్రశంసించాడు. "ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్.. ఇలా మూడు విభాగాల్లో జడ్డూ భాయ్ అద్భుతంగా రాణిస్తున్నాడు. జట్టు కోసం ఎంతగానో కష్టపడుతున్నాడు. జట్టుకు అవసరమైన ప్రతీసారి బ్యాట్‌తో ఆదుకుంటాడు. క్లిష్ట సమయాల్లో ఇలాంటి ప్లేయర్ అన్ని జట్లలోనూ ఉ ండడు. అతడు మా జట్టులో ఉండటం మా అదృష్టం" అని సిరాజ్ పేర్కొన్నాడు.


## జైస్వాల్ చేస్తున్న తప్పు అదే.. దాన్ని తగ్గించుకోవాలి: మాజీ క్రికెటర్



ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగి మూడో టెస్టులో భారత్ 22 పరుగుల తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్  దారుణంగా విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 13 పరుగులు చేసిన అతడు రెండో ఇన్నింగ్స్‌లో డకౌట్ అయ్యాడు. ఈ నేపథ్యంలో టీం ఇండియా మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్.. జైస్వాల్‌కి ఓ సలహా ఇచ్చారు. జైస్వాల్ తన దూకుడును తగ్గించుకోవాలని ఆయన అన్నారు.రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్  జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో అసవసర షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. కాబట్టి అలాంటి దూకుడైన షాట్‌లు ఆడే సమయంలో నియంత్రణ పాటించాలని వెంగ్‌సర్కార్ సూచించారు. "జైస్వాల్ మంచి ఆటగాడు. కానీ, బ్యాటింగ్‌లో అతడు అనవసరమైన దూకుడు స్వభావాన్ని తగ్గించుకోవాలి. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో ప్రతి బంతిని ఎంతో ఓపికగా ఆడాలి. ఏ చిన్న తప్పు చేసినా ఔట్ కాక తప్పదు. టెస్ట్ క్రికెట్‌లో నిలకడ ఎంతో ముఖ్యం. సుదీర్ఘ ఫార్మాట్‌లో నేను అతడి నుంచి మరిన్ని మంచి ఇన్నింగ్స్ రావాలని ఆశిస్తున్నా" అని అన్నారు.

## ఇదెక్కడి షాట్ రా అయ్యా.. రివర్స్ స్కూప్.. ఆ రివర్స్ స్విచ్..ఆ

ఇంగ్లండ్‌లో జరుగుతున్న వైటాలిటీ బ్లాస్ట్ లీగ్‌లో ఓ బ్యాటర్ అడిన షాట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. సదరు బ్యాటర్ వినూత్నమైన షాట్‌తో బంతిని బౌండరీ తరలించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు ఇదెక్కడి షాట్ రా అయ్యా.. రివర్స్ స్కూప్ అనలా? రివర్స్ స్విచ్ అనలా? అని కామెంట్ చేస్తున్నారు. ఏది ఏమైనా బ్యాటర్ సమయస్ఫూర్తి, టైమింగ్ అద్భుతమని కొనియాడుతున్నారు.వైటాలిటీ బ్లాస్ట్ లీగ్‌లో భాగంగా సర్రెతో జరిగిన మ్యాచ్‌లో మిడిల్‌సెక్స్ బ్యాటర్ ల్యూక్ హోల్మన్ ఈ వినూత్న షాట్ ఆడాడు. గత బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సామ్ కరన్ వేసిన 19వ ఓవర్‌లో ల్యూక్ హోల్మన్ చాకచక్యంగా బౌండరీకి తరలించారడు. బాల్ వేసే సమయంలో స్టాన్స్ మార్చుకున్న ల్యూక్.. స్లో బాల్ వేయడం గమనించి




పొజిషన్‌ను మార్చుకొని బౌండరీ తరలించాడు. దాంతో ఈ వీడియో వైరల్‌గా మారింది.అయితే ఈ మ్యాచ్‌లో సర్రే 8 పరుగుల తేడాతో గెలుపొందింది. ల్యూక్ హోల్మన్(32 నాటౌట్) అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సర్రే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 189 పరుగులు చేసింది. విల్ జాక్స్(36 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీతో రాణించగా.. టామ్ కరణ్(22 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 47) హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. అనంతరం మిడిల్‌సెక్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 181 పరుగులకే పరిమితమైంది.

# మీ నోరు ఇలా ఉంది అంటే.. మీ శరీరంలో ఏదో పెద్ద సమస్య ఉందని అర్థం.. జాగ్రత్త...!!




ఒకరికి నోటి పరిశుభ్రత చాలా ముఖ్యం. ఎందుకంటే నోటి ద్వారా చాలా సూక్ష్మక్రిములు శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఇది మనందరికీ తెలుసు. నోటి పరిశుభ్రత విషయానికి వస్తే, చాలా మంది దంత పరిశుభ్రత గురించి మాత్రమే ఆలోచిస్తారు. అయితే నోరు మన ఆరోగ్యం మరియు శరీరంలోని సమస్యల గురించి చాలా చెప్పగలదని మీకు తెలుసా?నోటి దుర్వాసన, చిగుళ్లలో రక్తం కారడం, చిగుళ్ల వాపు నోటి సమస్యలే కాకుండా శరీరంలోని అనేక ప్రమాదకరమైన వ్యాధుల లక్షణం కూడా. కాబట్టి మీ నోటిలో వచ్చే సమస్యలను మామూలుగా భావించకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఇవి శరీరంలో అభివృద్ధి చెందుతున్న ప్రాణాంతక వ్యాధుల యొక్క ప్రధాన లక్షణాలు. ఇప్పుడు నోటిలో ఎదురయ్యే సమస్యలు మరియు అవి ఏ వ్యాధులను సూచిస్తాయో చూద్దాం.చెడు శ్వాసమీ నోటి దుర్వాసన వస్తోందా? అలా అయితే, శరీరంలో ఏదో లోపం ఉందని ఇది ప్రధాన సంకేతం. నోటి దుర్వాసన తరచుగా చిగుళ్ల వ్యాధి యొక్క లక్షణం. కొన్నిసార్లు ముక్కు, సైనస్ లేదా గొంతులో మంట కూడా నోటి దుర్వాసనకు కారణం కావచ్చు. ఇది కాకుండా, కొన్ని క్యాన్సర్లు మరియు జీవక్రియ రుగ్మతలు కూడా నోటి దుర్వాసనకు కారణమవుతాయి. కడుపులో యాసిడ్ ఎక్కువగా స్రవించడం వల్ల కూడా నోటి దుర్వాసన వస్తుంది.నిమ్మరసాన్ని నెయ్యితో కలిపి తింటే శరీరంలో జరిగే అద్భుతాలు ఏంటో తెలుసా? నిమ్మరసాన్ని నెయ్యితో కలిపి తింటే శరీరంలో జరిగే అద్భుతాలు ఏంటో తెలుసా?చిగుళ్ళలో రక్తస్రావంమీరు పళ్ళు తోముకున్నప్పుడు మీ చిగుళ్ళు పసుపు రంగులో ఉన్నాయా లేదా రక్తస్రావం అవుతున్నాయా? అలా అయితే, అది చిగుళ్ల వ్యాధికి సంకేతం కావచ్చు. చిగుళ్ల వ్యాధి ఉన్న రోగులకు గుండెపోటు లేదా స్ట్రోక్ వచ్చే అవకాశం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని హార్వర్డ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గుర్తించారు.పురుషులు రోజూ వెల్లుల్లిని ఇలా తింటే డబుల్ బెనిఫిట్స్... ట్రై చేయండి. పురుషులు రోజూ వెల్లుల్లిని ఇలా తింటే డబుల్ బెనిఫిట్స్... ట్రై చేయండి..నోటి పూతలకొందరికి నోటి పుండ్లు వస్తాయి. ఇది మామూలే. నోటి పుండ్లు సాధారణంగా కొన్ని రోజులు లేదా వారాలలో నయం అవుతాయి. నోటి పుండ్లు హార్మోన్ల మార్పులు, బి విటమిన్ల లోపాలు, జింక్ మరియు ఐరన్ లోపాల యొక్క లక్షణం కావచ్చు. ఇది చేతి, పాదం మరియు నోటి వ్యాధి, నోటి లైకెన్ ప్లానస్, క్రోన్'స్ వ్యాధి, ఉదరకుహర వ్యాధి, ఊఎం లేదా లూపస్ వంటి తీవ్రమైన వ్యాధుల వల్ల కూడా సంభవించవచ్చు.ఃశ్రీజీఞని ఃవజీనిబ: మధుమేహం మరియు క్యాన్సర్‌ను నివారించడంలో ఈ 'కాయధాన్యం' మీకు సహాయపడుతుంది...!ఃశ్రీజీఞని ఃవజీనిబ: మధుమేహం మరియు క్యాన్సర్‌ను నివారించడంలో ఈ 'కాయధాన్యం' మీకు సహాయపడుతుంది...!పగిలిన పెదవులుపగిలిన పెదవులు ఇనుము, జింక్ లేదా బి విటమిన్ లోపానికి సంకేతం. మరియు ఇది జీర్ణవ్యవస్థలో సమస్యలతో కూడా రావచ్చు. ఉదరకుహర వ్యాధి క్రోన్'స్ లేదా అల్సరేటివ్ కొలిటిస్ వంటి కొన్ని వ్యాధుల వల్ల కూడా రావచ్చు. పగిలిన పెదాలను సరిచేయడానికి, విటమిన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినండి.తెల్లని నాలుక నాలుకపై తెల్లటి పొర సాధారణం. కానీ ఆ తెల్లటి పొర చాలా మందంగా ఉంటే, అది ఒక రకమైన ఇన్ఫెక్షన్ లేదా క్యాన్సర్ సంకేతం కావచ్చు. అసాధారణమైన తెల్లని పొర క్యాన్సర్‌గా మారే అవకాశం ఉంది. కాబట్టి, అటువంటి పరిస్థితిలో, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలి. ఈ తెల్లని పొర నోటి లైకెన్ ప్లానస్ లేదా నోటి థ్రష్ కావచ్చు. కాకపోతే, ఇది లైంగికంగా సంక్రమించే వ్యాధులలో ఒకటైన సిఫిలిస్‌కు సంకేతం కావచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండండి.గమ్ వాపుచిగుళ్ళ వాపు విటమిన్ లోపానికి సంకేతం. ఈ సందర్భంలో, మల్టీవిటమిన్ మరియు ఒమేగా -3 ఫిష్ ఆయిల్ తీసుకోవడం పోషకాహార లోపాలను సరిదిద్దడంలో సహాయపడుతుంది.



# నిమ్మరసాన్ని నెయ్యితో కలిపి తింటే శరీరంలో జరిగే అద్భుతాలు ఏంటో తెలుసా?

కరోనా వ్యాప్తి తరువాత, ప్రజలు తమ ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపడం ప్రారంభించారు. చాలా మంది తమ శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ఒకరి శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఆహారాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సరైన ఆహారాన్ని ఎంచుకుని తినడం వల్ల శరీరంలోని అనేక సమస్యలను దూరం చేసుకోవచ్చు.నెయ్యి, నిమ్మకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రెండూ శరీరాన్ని అనేక సమస్యలను అధిగమించడంలో సహాయపడతాయి. ఆయుర్వేదం నెయ్యి మరియు నిమ్మకాయలను కలిపి తినమని సలహా ఇస్తుంది. ఎందుకంటే ఈ మిశ్రమం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు బరువు తగ్గడంలో ప్రభావవంతంగా ఉంటుంది. నెయ్యి మరియు నిమ్మకాయలను కలిపి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేమిటో మీరెప్పుడూ వినకపోతే చదవండి. బరువు తగ్గడం నెయ్యి మరియు నిమ్మరసం కలిపి తీసుకుంటే, అది శరీర బరువును సమర్థవంతంగా తగ్గిస్తుంది. ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం, నెయ్యి కలిపి ఖాళీ కడుపుతో తాగాలి. దీన్ని రోజూ తాగితే బరువు తగ్గి నియంత్రణలో ఉంటారు. అయితే, ఈ ఒక్క డ్రింక్ తాగడం వల్ల బరువు తగ్గలేమని గుర్తుంచుకోండి మరియు మీరు సరైన ఆహారం మరియు వ్యాయామ నియమాన్ని అనుసరించాలి.: మీ నోరు ఇలా ఉంది అంటే.. మీ శరీరంలో ఏదో పెద్ద సమస్య ఉందని అర్థం.. మీ నోరు ఇలా ఉంది అంటే.. మీ శరీరంలో ఏదో పెద్ద సమస్య ఉందని అర్థం.. జాగ్రత్త...!!రోగనిరోధక వ్యవస్థ బలపడుతుందినెయ్యి మరియు నిమ్మరసం కలిపి తీసుకుంటే, రోగనిరోధక వ్యవస్థ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎందుకంటే నిమ్మ, నెయ్యిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరగాలంటే వేడి నీళ్లలో నెయ్యి, నిమ్మరసం కలుపుకుని తాగాలి.పురుషులు రోజూ వెల్లుల్లిని ఇలా తింటే డబుల్ బెనిఫిట్స్... పురుషులు రోజూ వెల్లుల్లిని ఇలా తింటే డబుల్ బెనిఫిట్స్... ట్రై చేయండి..మలబద్ధకం మరియు అపానవాయువు నుండి ఉపశమనం కలిగిస్తుందినిమ్మరసం మరియు నెయ్యి కలిపి అనేక రకాలుగా తీసుకోవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే వేడి నీటిలో ఒక టీస్పూన్ నిమ్మరసం, నెయ్యి కలుపుకుని తాగండి. దీంతో తక్షణ ఉపశమనం కలుగుతుంది. అంతే కాకుండా ప్రేగు సంబంధిత వ్యాధులు మరియు పిత్తాశయ వ్యాధులను కూడా నయం చేస్తుంది.ఃశ్రీజీఞని ఃవజీనిబ: మధుమేహం మరియు క్యాన్సర్‌ను నివారించడంలో ఈ 'కాయధాన్యం' మీకు సహాయపడుతుంది...!ఃశ్రీజీఞని ఃవజీనిబ: మధుమేహం మరియు క్యాన్సర్‌ను నివారించడంలో ఈ 'కాయధాన్యం' మీకు సహాయపడుతుంది...!జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందిజుట్టు రాలడంతో బాధపడుతున్నారా? అప్పుడు నిమ్మ మరియు నెయ్యి కలయిక ఈ సమస్యను అధిగమించడానికి సహాయపడుతుంది. ఒక గిన్నెలో నెయ్యి మరియు కొన్ని చుక్కల నిమ్మరసం మిక్స్ చేసి, జుట్టు యొక్క మూలాలకు అప్లై చేసి, కొన్ని గంటల పాటు నానబెట్టి, తర్వాత తేలికపాటి షాంపూని ఉపయోగించి శుభ్రం చేసుకోండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి, చుండ్రు సమస్య కూడా దూరమవుతుంది.శుభ్రమైన మరియు మెరిసే చర్మంనిమ్మరసం మరియు నెయ్యి కలయిక చర్మ సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది, చర్మాన్ని కాంతివంతం చేస్తుంది మరియు చర్మపు రంగును మెరుగుపరుస్తుంది. దీనికి కొద్దిగా నెయ్యి, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించి కాసేపు మసాజ్ చేసి 10-15 నిమిషాలు నానబెట్టి కడిగేయాలి.



# వావ్.. ఈ ఒక్క డైట్ తో ఇన్ని సమస్యలు పోతాయా?

అందరికీ అన్ని రకాల ఆహారాలు సరిపడవు. కొందరు కొన్ని రకాల ఆహార పదార్థాలు తింటే అసహనానికి గురి అవుతారు. అంటే మోషన్ పెట్టడం, వాంతులు వస్తుంటాయి. కొందరికి కొన్ని పదార్థాలు అంటే అలెర్జీ ఉండవచ్చు. కొందరికి పాలు, పాలతో తయారు చేసిన పదార్థాలంటే అస్సలే ఇష్టం ఉండదు. వారు వాటిని తీసుకుంటే వాంతులు చేసుకుంటారు.అలాంటి వారికి, అలాగే పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఎలిమినేషన్ డైట్ చక్కని ఎంపిక. దీని వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అలాగే శరీరానికి అవసరమయ్యే పోషకాలు అందుతాయి.ఎలిమినేషన్ డైట్ అంటే ఏమిటి?పేరులో ఉన్నట్టుగా ఆహారాన్ని ఎలిమినేట్ చేయడం. అంటే మీకు కొన్ని రకాల ఆహార పదార్థాలు తింటే అసౌకర్యంగా అనిపిస్తే వాటిని చాలా చాలా తక్కువగా తినడం లేదా మొత్తనికే తినకుండా ఉండిపోవడం. తర్వాత మీలోని లక్షణాలను గమనించేందుకు తిరిగి వాటిని మీ భోజనంలో జోడించడం.ఇది 5-6 వారాలు మాత్రమే ఉంటుంది మరియు సున్నితమైన గట్, ఆహార అసహనం లేదా ఆహార అలెర్జీ ఉన్నవారికి వారి లక్షణాలకు ఏ ఆహారాలు దోహదం చేస్తున్నాయో గుర్తించడంలో సహాయపడటానికి ఉపయోగించబడుతుంది.ఆ విధంగా, ఎలిమినేషన్ డైట్ ఉబ్బరం, గ్యాస్, డయేరియా, మలబద్ధకం మరియు వికారం వంటి లక్షణాలను తగ్గిస్తుంది. మీ శరీరం బాగా తట్టుకోలేని ఆహారాన్ని మీరు విజయవంతంగా గుర్తించిన తర్వాత, భవిష్యత్తులో ఏవైనా అసౌకర్య లక్షణాలను నివారించడానికి మీరు దానిని మీ ఆహారం నుండి తీసివేయవచ్చు.ఇది ఎలా పని చేస్తుంది?మీకు ఇబ్బంది కలిగించే కొన్ని ఆహారాలను తగ్గించడం ద్వారా కొన్ని వారాల పాటు మీ ఆహారాన్ని మార్చాల్సి ఉంటుంది. సమస్య నొప్పి, మంట, తలనొప్పి లేదా అతిసారం వంటిది కావచ్చు. సమస్య తొలగిపోయిన తర్వాత.. కొన్ని రోజులకు ఆ ఆహారాన్ని తిరిగి తినడం ప్రారంభించాలి. తద్వారా నిజంగా ఆ పదార్థం వల్లే మీకు సమస్య ఏర్పడిందా లేదా అని స్పష్టంగా తెలుస్తుంది.ఎంత సమయం పడుతుంది?ఆహారం వల్ల కలిగే లక్షణాలు సాధారణంగా మీ ఆహారాన్ని మార్చిన 4 వారాలలోపు కనిపించకుండా పోతాయి. ఆ లక్షణాలు 8 వారాల తర్వాత కూడా ఆగకపోతే, ఆ ఆహారాలు కారణం కాదని భావించాలి.ఇది పరీక్ష లేదా చికిత్సా?పరీక్ష అలాగే చికిత్స.. ఎలిమినేషన్ డైట్ లో రెండూ ఉంటాయి. మీరు ఏ ఆహారాలు ఏవైనా ఉంటే, మీరు వదిలించుకోవాలనుకుంటున్న సమస్యను గుర్తించడానికి మొదట దాన్ని ఉపయోగించండి. అప్పుడు మీరు వాటిని పరిమితం చేయండి లేదా మీ ఆహారం నుండి వాటిని తగ్గించండి. ఎలిమినేషన్ డైట్ వల్ల ఏం తెలుస్తుంది?ఆహారం అలెర్జీలు, గ్లూటెన్ అసహనం (ఉదరకుహర వ్యాధి), లాక్టోస్ అసహనం, దీర్ఘకాలిక నొప్పి, అలసట, ఇర్రిటేబుల్ బోవెల్ సింద్రోమ్, మానసిక స్థితి మరియు శ్రద్ధ రుగ్మతలు మరియు ఇతర పరిస్థితులను నిర్ధారించడానికి మరియు చికిత్స చేయడానికి సాధ్యమయ్యే మార్గంగా ఉపయోగించబడింది.ఇది ఎలా తయారు చేయబడింది?మీరు ఆహారాన్ని గుర్తించినప్పటికీ, అది మీకు ఎందుకు ఇబ్బంది కలిగిస్తుందో తెలుసుకోవడం కష్టం. అది ఆహారమేనా? లేదా దానిని పెంచడం, ప్రాసెస్ చేయడం లేదా రుచి కోసం చేసిన విధానం? మాంసాన్ని నిరోధించడం మీకు కష్టమైతే, సేంద్రీయంగా పెరిగిన లేదా నైట్రేట్‌లు లేకుండా తయారు చేసిన వాటిని ప్రయత్నించండి లేదా గ్రీజులో వేయించడానికి బదులుగా బ్రైల్ లేదా గ్రిల్ చేయండి. జాగ్రత్తగా పరీక్షించడం ద్వారా, మీరు మీ లక్షణాలను వదిలించుకోవచ్చని మరియు మీరు ఇష్టపడే వాటిని తినవచ్చని మీరు కనుగొనవచ్చు.ఇంటోలెరెన్స్ లేదా అలెర్జీ?ఇంటోలెరెన్స్ అంటే మీరు ఒక నిర్దిష్ట ఆహారానికి సున్నితంగా ఉంటారు లేదా మీ శరీరాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టం. అలెర్జీ ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుంది మరియు అనాఫిలాక్సిస్ అని పిలువబడే ప్రాణాంతక ప్రతిచర్యకు దారితీస్తుంది. వ్యత్యాసాన్ని చెప్పడం చాలా కష్టం, కాబట్టి ఖచ్చితంగా మీ వైద్యునితో మాట్లాడండి.డైట్ ఉపయోగించడానికి కారణాలు డైరీ మీ గ్యాస్, డయేరియా





మరియు ఉబ్బరం కలిగిస్తుందని మీరు అనుకుంటే, ఎలిమినేషన్ డైట్ దానిని నిర్ధారించడంలో సహాయపడుతుంది. ఆ లక్షణాలు ఉదరకుహర వ్యాధి వల్ల కూడా సంభవించవచ్చు. మీరు ఈ పరిస్థితిని కలిగి ఉంటే మరియు గోధుమలు మరియు గ్లూటెన్ అని పిలువబడే ఇతర ధాన్యాలలో ఏదైనా తింటే, మీ రోగనిరోధక వ్యవస్థ మీ చిన్న ప్రేగులపై దాడి చేస్తుంది. ఎలిమినేషన్ డైట్ కూడా దాన్ని గుర్తించడంలో సహాయపడుతుంది.ఇది నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుందా?దీర్ఘకాలిక నొప్పికి మూల కారణం వాపు. వేడి, వాపు మరియు నొప్పి మీ శరీరం యొక్క రోగనిరోధక ప్రతిస్పందనలో భాగం. అది ముప్పుగా చూస్తుంది. కొన్ని ఆహారాలు కొందరిలో మంటను కలిగిస్తాయి. ముఖ్యంగా చక్కెరను కలిగి ఉన్నవి లేదా స్తంభింపచేసిన పిజ్జా లేదా మైక్రోవేవ్ డిన్నర్లు వంటివి ఎక్కువగా ప్రాసెస్ చేయబడినవి. మీకు అలా చేసే ఆహారాన్ని మీరు అవాయిడ్ చేస్తే లేదా పరిమితం చేస్తే, మీరు మంచి అనుభూతిని పొందడం గమనించవచ్చు.నొప్పి లేదా వాపు తగ్గించడం కోసం వీటిని తినొద్దు ఒక నిర్దిష్ట ఆహారంతో మీకు ఇబ్బంది ఉందని మీరు అనుకుంటే, దానితో ప్రారంభించండి. కాకపోతే, పాల ఉత్పత్తులు, చక్కెర, ప్యాక్ చేసిన ఆహారాలు మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలు చాలా తరచుగా మొదట ప్రయత్నించబడతాయి. కొంతమంది గ్లూటెన్‌ను కూడా కత్తిరించుకుంటారు. అవి పని చేయకపోతే, మీ నొప్పిలో ఏదైనా తేడా ఉందో లేదో తెలుసుకోవడానికి మీరు మీ ఆహారం నుండి పంది మాంసం, గొడ్డు మాంసం, మొక్కజొన్న, గుడ్లు, షెల్ఫిష్, చాక్లెట్, కాఫీ లేదా టీని తీసుకోవచ్చు.ఇది ంఆఊఆ తో సహాయం చేయగలదా?అటెన్షన్ డెఫిసిట్ /హైపర్ యాక్టివిటీ డిజార్డర్ అనేది పిల్లలలో చాలా తరచుగా నిర్ధారణ చేయబడిన దీర్ఘకాలిక పరిస్థితి. కానీ ఇది పెద్దలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది ఉన్నవారు శ్రద్ధ వహించడం కష్టంగా ఉంటుంది మరియు నిశ్చలంగా కూర్చోవడం లేదా ప్రేరణలను నియంత్రించడంలో ఇబ్బంది పడవచ్చు. పరిశోధన కొనసాగుతోంది, కానీ కొన్ని అధ్యయనాలు ఎలిమినేషన్ డైట్ కనీసం ంఆఊఆ ఉన్న 25% మంది వ్యక్తులకు వారి కొన్ని లక్షణాలతో సహాయపడవచ్చని సూచిస్తున్నాయి.

# పిల్లలకు ఎంత స్వేచ్ఛ ఇవ్వొచ్చు? నిపుణులు ఏం చెబుతున్నారంటే..

: పిల్లల పెంపకం చిన్నపిల్లల ఆట ఏం కాదు. ఎంతో బాధ్యతతో కూడుకున్నది. ఎంతో జాగ్రత్తగా ఉండాల్సింది. పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పడం దగ్గరి నుండి ఎదుటి వారితో ఎలా మెలగాలి.. ఎలా మాట్లాడాలి అనేది ఒకటికి రెండు సార్లు వారికి చెప్పాలి. చెడు మాటలను, చెడు చేతలను వారించాలి. అలాగే వారు చెప్పేదానికి తల్లిదండ్రులు విలువ ఇవ్వాలి. వాళ్లు చెప్పేది శ్రద్ధగా వినాలి. వారి ఇబ్బందులను తెలుసుకోవాలి. ఇలా చాలా చాలా ఉంటాయి పిల్లల పెంపకంలో.సైకాలజీ టుడే ప్రకారం, చైల్డ్ డెవలప్‌మెంట్ జర్నల్‌లో ఈ సంవత్సరం ప్రచురించబడిన ఇటీవలి అధ్యయనం ప్రకారం, పిల్లలకు వారి స్వంత నిర్ణయాలు తీసుకోవడానికి ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వాలి. తల్లిదండ్రులు మరియు పిల్లలు ఇద్దరికీ ఇది ఎంతో మేలు చేసే చర్య అని అధ్యయనంలో తేలింది. పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం ముఖ్యం. అయితే అది కొన్ని పరిమితులకు, నిబంధనలకు లోబడి ఉండాలని నిపుణులు చెబుతున్నారు.మెరుగైన మానసిక స్థితిఎక్కువ స్వేచ్ఛ ఉన్న పిల్లలు మానసికంగా మెరుగ్గా ఉంటారని పలు పరిశోధనల్లో తేలింది. వారి స్వంత అవసరాలు చాలా వరకు తీర్చబడతాయని వెల్లడైంది. మరియు కుటుంబం మొత్తం మరింత మానసికంగా ముడిపడి ఉంటుందని తేలింది.శిశువు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఇక్కడ 7 సులభమైన మార్గాలు ఉన్నాయి...శిశువు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఇక్కడ 7 సులభమైన మార్గాలు ఉన్నాయి...స్వేచ్ఛ' వారిని సిద్ధం చేస్తుంది'పిల్లలకి సరైన స్థాయి స్వేచ్ఛ ఇవ్వడం వారిని కౌమారదశకు సిద్ధం చేయడంలో సహాయపడుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎంత స్వాతంత్ర్యం ఇవ్వాలనే దానిపై అనిశ్చితంగా ఉండటం విలక్షణమైనది. కానీ సమాధానం వ్యక్తికి వ్యక్తికి భిన్నంగా ఉంటుంది. మీ పిల్లల వయస్సు ఎంత, ఎంత పరిణతి చెందారు, పిల్లలకు కుటుంబ మద్దతు ఎంత, వారి గత అనుభవాలు మరియు ఇతర అంశాలతోపాటు నిర్దిష్ట పరిస్థితుల్లో వారు ఎంత బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తారు వంటి చాలా అంశాలపై స్వేచ్ఛ ఎలా ఉండాలనేది ఆధారపడి ఉంటుంది.మీ బిడ్డకు పోషకాహార లోపమా? పోషకాహార లోపం లక్షణాలు, నివారణ మార్గాలు..మీ బిడ్డకు పోషకాహార లోపమా? పోషకాహార లోపం లక్షణాలు, నివారణ మార్గాలు..మీ బిడ్డకు ఎంత స్వేచ్ఛను ఇవ్వాలో మీరు నిర్ణయించుకున్నప్పుడు గుర్తుంచుకోవలసిన కొన్ని పరిగణనలు ఇక్కడ ఉన్నాయి.మీ బిడ్డకు ఎంత స్వేచ్ఛను ఇవ్వాలో మీరు నిర్ణయించుకున్నప్పుడు గుర్తుంచుకోవలసిన కొన్ని పరిగణనలు ఇక్కడ ఉన్నాయి.పిల్లలకు వారి వయస్సుకు ఏది సరైనదో అదే ఇవ్వాలి. చిన్న వయస్సు వారికి ఇచ్చేది లేదా పెద్ద వారికి ఇచ్చేది ఇవ్వవద్దు. అలాగే ఆ వయస్సుకు తగ్గ పనులు చెప్పాలి. వయస్సుతో పాటు మానసిక పరిణితి పెరుగుతుంది. విషయాలను, వస్తువులను, మనుషును క్రమంగా అర్థం చేసుకునే శక్తి వస్తుంది. దానిని బట్టి ఎలా వ్యవహరించాలో తల్లిదండ్రులు నిర్ణయించుకోవాలి. మరీ తక్కువ, మరీ ఎక్కువ కాకుండా పిల్లలకు వారికి అవసరమయ్యే వాటిని అందించాలి. దాని వల్ల వారు అభివృద్ధి చెందేందుకు దోహదం చేస్తుంది.మీ బిడ్డ నిద్రపోడం లేదా? ఈ 6 ఆహారాలు మీ బిడ్డ బాగా నిద్రపోవడానికి సహాయపడతాయి!మీ బిడ్డ నిద్రపోడం లేదా? ఈ 6 ఆహారాలు మీ బిడ్డ బాగా నిద్రపోవడానికి సహాయపడతాయి!



సరిహద్దులు ఉండాలినియమాలు మరియు సరిహద్దులను కలిగి ఉండటం వలన పిల్లలు సురక్షితంగా ప్రయోగాలు చేయడానికి, తప్పులు చేయడానికి మరియు వారి అనుభవాల నుండి నేర్చుకోవడానికి అనుమతిస్తుంది. వారు ఒంటరిగా ఎంత దూరం ప్రయాణించవచ్చు, ఎంత సేపు బయట ఉండవచ్చు మరియు ఎక్కువ స్వేచ్ఛ ఇచ్చినప్పటికీ, వారు తప్పిపోయినా లేదా గాయపడినా ఏమి చేయాలి వంటి నియమాలు వారికి తరచూ చెబుతూ ఉండాలి. ఇది వారిని సురక్షితమైన సర్కిల్ లోనే ఉంచడమే కాకుండా, కొత్త విషయాలు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది.




# అనుపమ గట్స్ ను మెచ్చుకోవాల్సిందే!



నటులన్న తర్వాత ఎవరికైనా అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది. నిజమైన నటులెవరైనా ఎప్పుడూ కొత్తగా చేయాలనే పరితపిస్తుంటారు. అయితే అది కేవలం హీరోలకు మాత్రమే కాదు, హీరోయిన్లకు కూడా ఈ తరహా ఆశలుంటాయి. సినిమాకథ మొత్తంతమపాత్రచుట్టూనే తిరగాలని, తమపైనే సినిమా కథ ఆధారపడాలని అనుకుంటూ ఉంటారు . అందులో భాగంగానే లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేయాలని,వాటితో నటిగా తమని ఇంకా బెటర్ గా నిరూపించుకుని తమ మార్కెట్ ను పెంచుకోవాలని అనుకుంటారు కానీ అందరికీ లేడీ ఓరియెంటెడ్ సినిమాలు వర్కవుట్ అవ్వవు. అప్పట్లో సావిత్రి, విజయశాంతి, ఆ తర్వాత అనుష్క, నయనతార లాంటి వాళ్లకు కుదిరింది తప్పించి అందరికీ ఈ జానర్ వర్కవుట్ అవదు. వర్కవుట్ అయినా అవకపోయినా కొందరు కథ నచ్చడం వల్లనో లేదా తమకున్న కోరిక వల్లనో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసి తమను తాము పరీక్షించుకుంటూ ఉంటారు. కానీ సరైన మార్కెట్ లేకపోవడంతో ఆ సినిమాలకు రావాల్సిన ఆదరణ రాదు. ఈ విషయం అందరికీ తెలిసినప్పటికీ హీరోయిన్లు ఎవరూ దాన్ని చెప్పడానికి ఇష్టపడరు. కానీ అనుపమ పరమేశ్వరన్ మాత్రం ఈ విషయంలో ఓపెన్ గా మాట్లాడి వార్తల్లో నిలిచారు. అనుపమ లీడ్ రోల్ లో పరదా అనే సినిమా చేస్తున్నారు. ఎప్పుడో మూడేళ్ల ముందు మొదలైన ఈ సినిమా పూర్తై కూడా సంవత్సరమవుతుంది. కానీ వివిధ కారణాలతో పరదా వాయిదా పడుతూ ఆఖరికి ఆగస్ట్ 22న రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకుంది. రీసెంట్ గా ఈ సినిమా నుంచి థీమ్ సాంగ్ ను రిలీజ్ చేస్తూ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అనుపమ లేడీ ఓరియెంటెడ్ సినిమాలపై మాట్లాడారు. ఒక సినిమా పోస్టర్ మీద కేవలం హీరోయిన్ మాత్రమే ఉంటే ఎవరికీ దానిపై ఇంట్రెస్ట్ రాదని, ఆ సినిమాలను చూడ్డానికి ఎవరూ ముందుకు రారని, ఈ సినిమా కోసం థియేటర్ వరకు వెళ్లాలా అనుకుంటారని అని మొహమాటం లేకుండా ఉన్న నిజాన్ని ఓపెన్ గా చెప్పేశారు అనుపమ. అనుపమ మాటలు విన్న తర్వాత ఇలాంటి నిజాలు ఒప్పుకోవాలన్నా, ఓపెన్ గా మాట్లాడాలన్నా గట్స్ కావాలని, అనుపమను మెచ్చుకుంటున్నారు. కమర్షియల్ సినిమాలు, హీరో ఓరియెంటెడ్ సినిమాలకు ఉన్న ఇంట్రెస్ట్ ఆడియన్స్ కు ఉమెన్ సెంట్రిక్ సినిమాలకు ఉండదనేది ఓపెన్ సీక్రెట్ అయినప్పటికీ ఎవరూ ఈ విషయం గురించి మాట్లాడరు. కానీ అనుపమ దీన్ని మీడియా ముందుకొచ్చి స్టేజ్ పై చెప్పడం అందరినీ ఆశ్చర్యపరించింది. పరదా గురించి ఎంతో గొప్పగా చెప్తున్న అనుపమకు ఈ సినిమా ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి మరి.



# నేషనల్ క్రష్ ఐటం గాళ్!



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా నేడు పాన్ ఇండియా రేంజ్ ని ఆస్వాదిస్తుంది. పట్టిందల్లా బంగారమే అవుతుంది. తెలుగు, తమిళ్, హిందీలో తిరుగులేని నటి గా కొనసాగుతుంది. అత్యధిక పారితోషికం తీసు కుంటోన్న నటిగానూ సంచలనమవుతోంది. సక్సెస్ లో తానో రోల్ మోడల్ గాను మారుతోంది. రష్మిక ఈ స్థాయికి చేరుకోవడంలో తన ప్రతిభ ఎంతో కీలకమైందో? అంతకు మించి గొప్ప అదృష్టవంతురాలు కావడంతోనే అన్నది అంతే వాస్తవం. ఈ విషయాన్ని రష్మిక అంతే ఓపెన్ గానూ ఒప్పుకుటుంది. అలాగే సోలో నాయికగానూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటే ప్రయత్నాలు ఇప్పుడిప్పుడే మొదలు పెడుతుంది. ఇప్పటికే తెలుగులో ఓ లేడీ ఓరియేంటెడ్ చిత్రం చేస్తోంది. ఇలాంటి అవకాశాలు ఇంకా వస్తున్నా? ఆచితూ చి అడుగులు వేస్తోంది. పాన్ ఇండియా వైడ్ ఉన్న మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుం టోంది. మరి ఇలాంటి తరుణంలో రష్మిక కూడా ఐటం గాళ్ గా టర్న్ అయితే ? ఆ పీక్స్ మామూలుగా ఉండదు. నిజంగా రష్మిక నర్తకిగా మారితే గనుక ఐటం గాళ్ గా పారితోషికం అందుకోవడంలో టాప్ ప్లేస్ లో కొనసా గుతుంది. అమ్మడికి ఉన్న పాన్ ఇండియా క్రేజ్ ని దృష్టిలో పెట్టుకుని నెత్తిన కోట్ల రూపాయలు గుమ్మ రిస్తారు. 'సామి సామి' అంటూ మొదటి భాగంలో....'ఫీలింగ్స్' అంటూ పుష్ప రెండవ భాగంలో ఇండియానే కాదు ఇతర దేశాల్ని సైతం షేక్ చేసింది. అలాంటి నటి? ఐటం పాటలో నటిస్తే ఆట మాములుగా ఉండదుగా. కానీ ఆ ఛాన్స్ రష్మిక ఇప్పుడే తీసుకునే అవకాశం లేదు. అందుకు ఇంకా చాలా సమయం ఉంది. ప్రస్తు తం హీరోయిన్ గా కెరీర్ పీక్ స్టేజ్ లో ఉంది. స్టార్ హీరోలే అమ్మడితో నటించడానికి క్యూలో ఉన్నారు. మరో నాలుగైదేళ్ల పాటు రష్మిక హవా కొనసాగుతుంది. అంత వరకూ ఎలాంటి ఢోకాలేదు. ఆ తర్వాతే రష్మిక నుంచి కొత్త నిర్ణయాలు ఆశించే అవకాశం ఉంటుంది.

# అందుకే సినిమాలకు 13 ఏళ్లు దూరం: జెనీలియా



హీరోయిన్ జెనీలియాకు సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లో ఫుల్ పాపులారిటీ సొంతం చేసుకున్న బ్యూటీ.. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అనేక హిట్ చిత్రాల్లో సందడి చేశారు. బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ చిత్రాల్లో యాక్ట్ చేశారు అమ్మడు. కెరీర్ పీక్స్ లో ఉన్న టైమ్ లో బీటౌన్ హీరో రితేశ్ దేశ్ ముఖ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న జెనీలియా.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమయ్యారు. ఇప్పుడిప్పుడే 13 ఏళ్ల తర్వాత సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. రీసెంట్ గా ఆమె బాలీవుడ్ స్టార్ హీరో అమిర్ ఖాన్ యాక్ట్ చేసిన సితారే జమీన్ పర్ సినిమాలో కనిపించి సందడి చేశారు. జూన్ 20వ తేదీన రిలీజ్ అయిన ఆ సినిమా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇప్పుడు లాంగ్ గ్యాప్ తర్వాత జూనియర్ మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నారు. వ్యాపారవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా డెబ్యూ మూవీతో సందడి చేయనున్న ఆ సినిమాలో జెనీలియా కీలక పాత్ర పోషించారు. నేడు ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రాగా.. తాను ఇన్నేళ్ల పాటు ఇండస్ట్రీకి ఎందుకు దూరంగా ఉ న్నాననో తెలిపారు జెనీలియా. పిల్లలు, భర్తతో బిజీగా ఉండటం వల్ల మూవీస్ లో నటించలేదని చెప్పిన ఆమె.. మీ (సుమ) లాగా తనకు బ్యాలెన్స్ చేయడం రాదని నవ్వుతూ అన్నారు. తాను ఈ గ్యాప్ లో ప్రొడ్యూసర్ గా మారానని వెల్లడించారు. ంశ్రీబనీ ఖీవజీట - బింబిసార ఓ ఫుడ్ కంపెనీ కూడా స్టార్ట్ చేశానని, డిఫరెంట్ లైఫ్ అని తెలిపారు జెనీలియా. "జూనియర్ లో నాది ముఖ్యపాత్ర కాబట్టి ఆ సినిమాలో నటించాను. యాక్టర్ గా కష్టపడాలని ఉంటుంది. కానీ ఛాన్స్ రావాలి కదా. అప్పుడే ప్రూవ్ చేసుకుంటాం. ఇప్పుడు నాకు ఆఫర్ చేశారు. నేను అందుకే 100 శాతం కష్టపడ్డా. కష్టపడాలి కూడా" అని చెప్పారు. ఆ తర్వాత తన బొమ్మరిల్లు మూవీ కోసం మాట్లాడారు. ఆ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ లోని పిక్ ను హోస్ట్ చూపించగా.. తాను బొమ్మరిల్లు సీక్వెల్ కోసం రెడీ అని తెలిపారు. బొమ్మరిల్లు రీ రిలీజ్ కు ఇక్కడ లేనని అన్నారు. కానీ తెలుసని అన్నారు. అయితే జూనియర్ సినిమాలో తనది స్పెషల్ రోల్ అని చెప్పారు. అందులో నటించడం అదృష్టమని వెల్లడించారు.









Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**